ESTD : 1999
# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY

స్టేట్ విజన్
STATE VISION

శుక్రవారం 02-10-2026 పేజీలు : 16



## స్వచ్ఛతతోనే ఆరోగ్యకర సమాజం స్వచ్ఛతా హి సేవా

- 2026 కార్యక్రమంలో ఎల్‌డీఎం నాగరాజు.

7 పేజీలో...

# సంజీవయ్య నగర్‌లో మళ్లీ
# కుంగిన మ్యాన్‌హోళ్లు!

- సంజీవయ్య నగర్‌లో మళ్లీ కుంగిన మ్యాన్‌హోళ్లు!
- మూడు, నాలుగు చోట్ల భూగర్భ డ్రైనేజీ నిర్మాణాలు దెబ్బతిని ప్రమాదకరంగా మారిన రహదారి
- ద్విచక్ర వాహనదారులకు తప్పని తిప్పలు.. రద్దీ వేళల్లో మరింత పెరుగుతున్న ట్రాఫిక్ సమస్య
- భారీ వాహనాల రాకపోకలతో తరచూ ఇదే పరిస్థితి.. పకడ్బందీ పునర్నిర్మాణానికి స్థానికుల డిమాండ్

కుత్బుల్లాపూర్, అక్టోబర్ 2 (విజన్ ఆంధ్ర): చింతల్––సుచిత్ర ప్రధాన రహదారికి అనుసంధానంగా ఉన్న సంజీవయ్య నగర్‌లో భూగర్భ డ్రైనేజీ మ్యాన్‌హోళ్ల సమస్య మళ్లీ తెరపైకి వచ్చింది. ప్రధాన రహదారిపై మూడు, నాలుగు ప్రాంతాల్లో మ్యాన్‌హోల్ నిర్మాణాలు కుంగిపోవడంతో రహదారి గుంతలు, ఎత్తుపల్లాలతో ప్రమాదకరంగా మారింది. దీంతో ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఉదయం వేళల్లో స్కూల్ బస్సులు, ఆటోలు, ద్విచక్ర వాహనాల రాకపోకలు అధికంగా ఉండటంతో కుంగిన మ్యాన్‌హోళ్ల వద్ద వాహనాలు నెమ్మదిగా వెళ్లాల్సి వస్తోంది.



3 పేజీలో...

## డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల దారిని కబ్జా చేసిన వారిపై
## కఠిన చర్యలు తీసుకోవాలి

- పనులు త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు న్యాయం చేయాలి
-మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి..

భూపాలపల్లి అక్టోబర్ 01 (విజన్ ఆంధ్ర) చిట్యాల మండలం, వెంచరామి గ్రామంలో గత ప్రభుత్వ హయాంలో మంజూరైన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి గారు ఈ రోజు సందర్శించి పరిశీలించారు.



4 పేజీలో...

## ఎయిడ్స్ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి

-భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పిలుపు

భూపాలపల్లి అక్టోబర్ 01 (విజన్ ఆంధ్ర ) జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గురువారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన ఎయిడ్స్ నిర్మూలన బైక్ అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఎమ్మెల్యే జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవగాహన కల్పించడం, అపోహలను తొలగించడం, నివారణ చర్యలు పాటించడం ద్వారా ఎయిడ్స్ వ్యాప్తిని అరికట్టవచ్చని పేర్కొన్నారు. ఎయిడ్స్ వ్యాధిపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించి, నివారణ





మార్గాలపై విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం ఎయిడ్స్ నివారణ, నియంత్రణ కోసం అనేక వైద్య సేవలను అందుబాటులోకి తీసుకొచ్చిందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి సివిల్, ప్రభుత్వ ఆసుపత్రుల వరకు అవసరమైన పరీక్షలు, వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ప్రజలు ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎయిడ్స్ వ్యాధి నిర్మూలన ఒక్క ప్రభుత్వంతోనే సాధ్యం కాదని, ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, వైద్య సిబ్బంది సమష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. వ్యాధి నివారణ,

2 పేజీలో...

జాతీయ ఆరోగ్య మిషన్ కింద జయశంకర్ భూపాలపల్లి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖలో ఖాళీగా ఉన్న వివిధ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి

## దరఖాస్తులు ఆహ్వానం

-జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సి.హెచ్. మధుసూదన్

భూపాలపల్లి అక్టోబర్ 1 (విజన్ ఆంధ్ర ) జాతీయ ఆరోగ్య మిషన్ పరిధిలో మొత్తం 33 పోస్టులను భర్తీ చేయనున్నట్లు ఆయన వెల్లడించారు.



14 పేజీలో...



## 'కేసుల వివరాలు ఆన్లైన్లో నమోదు చేయాలి'

-సీపీ అంబర్ కిషోర్ ఝా

మందమర్రి, అక్టోబర్ 1 (విజన్ ఆంధ్ర) : కేసుల వివరాలతో పాటు సంబంధిత ఆధారాలను ఎప్పటి కప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు.

6 పేజీలో...

# అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## - అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు - ఎమ్మెల్యే కడియం శ్రీహరి





స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 01, (విజన్ ఆంధ్ర) : నియోజకవర్గ అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. గురువారం స్టేషన్ ఘన్‌పూర్ మున్సిపాలిటీ 10వ వార్డు పరిధిలోని ఇందిరానగర్ ప్రాథమిక పాఠశాలలో రూ.5 లక్షలతో నిర్మించిన వంటగది, మున్సిపల్ నిధులతో సుమారు రూ.కోటి వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్టేషన్ ఘన్‌పూర్, చాగల్లు, శివునిపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి సుమారు రూ.50 కోట్ల నిధులు మంజూరు కాగా, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి మరో రూ.8 కోట్ల నిధులు వచ్చాయని తెలిపారు. మొత్తంగా సుమారు రూ.60 కోట్లతో మౌలిక వసతుల పనులు చేపడుతున్నామని అన్నారు. పట్టణ కేంద్రంలో రూ.45.50 కోట్లతో 100 పడకల ఆసుపత్రి నిర్మాణం చేపడుతున్నామని పేర్కొన్నారు. ఇందిరానగర్, 10, 18వ వార్డుల ప్రజలకు ఈ ఆసుపత్రి ఉపయోగపడుతుందని అన్నారు. అలాగే రూ.26 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెవెన్యూ డివిజనల్ ఆఫీస్ కాంప్లెక్స్, ప్రభుత్వ డిగ్రీ కాలేజీ భవన నిర్మాణానికి రూ.6.10 కోట్ల నిధులు మంజూరైనట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ అభివృద్ధికి సుమారు రూ.1,600 కోట్ల నిధులు తీసుకొచ్చినట్లు తెలిపారు. హ్యామ్ పథకం ద్వారా రోడ్ల అభివృద్ధికి సుమారు రూ.470 కోట్ల నిధులు వచ్చాయని, దసరా అనంతరం పనులు ప్రారంభమవుతాయని అన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, మున్సిపల్ కమిషనర్ రాధాకృష్ణ, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, చిల్పూరుగుట్ట చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# నూతన బావి నిర్మాణ పనులకు భూమి పూజా

## - గ్రామ పటేల్ సిడాం దౌలత రావ్,సర్పంచ్ పూసం బాధిరావ్

గాదిగూడ, అక్టోబర్ 01(విజన్ ఆంధ్ర )మండల కేంద్రంలోని , కుండీ షేకుగుడ గ్రామ పంచాయతీ పరిధిలో మంజూరైనా పదిలక్షల నిధులతో నూతన బావి నిర్మాణ పనులను గురువారం గ్రామ పటేల్ సిడాం దౌలత్ రావ్,సర్పంచ్ పూసం బాధిరావ్,కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సరందర్భగా గ్రామ పటేల్ మాట్లాడుతూ మా గ్రామాలకు తాగు నీటి సమస్యలను పరిష్కరించేదుకు కృషి చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వలకు కృతజ్ఞలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉ ప సర్పంచ్ (టిపిజిఎస్)గాదిగూడ మండల ప్రధాన కార్యదర్శి కుమ్రా భీంరావ్,కనక దుందిరావ్, పుస్నాక భాదిరావ్,కుర్వెంగా జైతు,ఆత్రం తెలంగ్ రావ్,కుమ్రా ఆనంద్ రావ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి

నియంత్రణకు ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు పాటిస్తూ, ఇతరులకు కూడా అవగాహన కల్పించాలని కోరారు. అనంతరం అవగాహన కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన బైక్ ర్యాలీలో వైద్య సిబ్బంది, అధికారులు, ప్రజాప్రతినిధులు, యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీఎంహెచ్ఓ డా మధుసూదన్, మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, కౌన్సిలర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శివాలయం గల్లీ గణేష్ కమిటీ అధ్యక్షుడిగా పల్లె కిరణ్

## ఉపాధ్యక్షుడిగా గంగారబోయిన దుర్గ ప్రసాద్ ఏకగ్రీవ ఎన్నిక

లింగాల గణపురం అక్టోబర్ 1 (విజన్ ఆంధ్ర) జనగామ జిల్లా లింగాల మండలం లోని కుందారం గ్రామంలో శివాలయం గల్లీ గణేష్ కమిటీ సమావేశం ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సమావేశంలో కమిటీ నూతన అధ్యక్షుడిగా పల్లె కిరణ్, ఉపాధ్యక్షుడిగా గంగారబోయిన దుర్గ ప్రసాద్ను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, ఉపాధ్యక్షులను కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ఐకమత్యంతో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ సమావేశంలో బైరు యాకన్న, బైరు అంజయ్య, సజ్జన వెంకన్న, పల్లె భీమరాజు, బైరు యాదగిరి, సజ్జన ఉదయ్, ఉప్పునూతల సతీష్, సజ్జన సంపత్, గంగాపురం సాయి ప్రదీప్, మహమ్మద్ అస్లాం పాషా, బైరు రాజు, బైరు సాయి, మందాపురం రాజు, ఓరుగంటి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్‌లో సీసీ రోడ్లకు రూ.1.16 కోట్లతో శ్రీకారం

**- పద్మానగర్ ఫేజ్--2లో రూ.77.20 లక్షలతో అభివృద్ధి పనులు**

**- పద్మానగర్ ఫేజ్--1లో రూ.28 లక్షలు.. ఎన్టీఆర్ నగర్‌లో రూ.11 లక్షల నిధులు**

**- మౌలిక వసతుల అభివృద్ధితోనే ప్రజల జీవన ప్రమాణాల పెంపు: ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్**

**- అన్ని డివిజన్లలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం: ఎమ్మెల్యే**




కుత్బుల్లాపూర్, అక్టోబరు 1 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ డివిజన్‌లో మౌలిక వసతుల అభివృద్ధికి మరో ముందడుగు పడింది. వివిధ కాలనీల్లో మొత్తం రూ.1.16 కోట్ల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ శంకుస్థాపన చేశారు. పద్మానగర్ ఫేజ్--2, పద్మానగర్ ఫేజ్--1, ఎన్టీఆర్ నగర్ ప్రాంతాల్లో చేపట్టనున్న ఈ పనులతో స్థానికులకు రహదారి సౌకర్యం మెరుగుపడనుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడం ద్వారా వారి జీవన ప్రమాణాలను పెంచడంతోపాటు నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి బాటలు వేయవచ్చన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని వివిధ డివిజన్లలో ఇప్పటికే కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. రానున్న రోజుల్లోనూ అన్ని డివిజన్లలో అవసరమైన మౌలిక వసతులను కల్పించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.

**పద్మానగర్ ఫేజ్--2లో రూ.77.20 లక్షల పనులు**

పద్మానగర్ ఫేజ్--2 కాలనీ అభివృద్ధిలో భాగంగా రూ.77.20 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు దేవరకొండ శ్రీనివాస్, వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మల్లారెడ్డి, శ్రీనివాస్ జైన్, నాగేశ్వరరావు, దుర్గారెడ్డి, కేవీఏఎన్ చారి, సంజయ్, శోభన్, గణేష్, వీరేశ్, ఆంజనేయులు, షఫీ, భాస్కర్‌గౌడ్, బ్రహ్మం, రాజన్న, కుమార్, రాంబాబు, మురళి, విశ్వనాథ్, పాపయ్య, పిలాయిరమేష్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

**ఫేజ్--1లో రూ.28 లక్షలతో సీసీ రోడ్డు**

పద్మానగర్ ఫేజ్--1లో రూ.28 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు కూడా శంకుస్థాపన జరిగింది. కాలనీ అధ్యక్షుడు సత్తిరెడ్డి, ప్రధాన కార్యదర్శి దేవేందర్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దయాకర్, ఉపాధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీలు రమణారెడ్డి, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**ఎన్టీఆర్ నగర్‌లో రూ.11 లక్షలతో పనులు**

ఎన్టీఆర్ నగర్ అభివృద్ధిలో భాగంగా రూ.11 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ నగర్ అధ్యక్షుడు భాస్కర్, ప్రధాన కార్యదర్శి వెంకట్‌రావు, కోశాధికారి వీరేశం, కాలనీవాసులు నరసింహారెడ్డి, చంద్రముని తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో మాజీ కౌన్సిలర్ సూర్యప్రభ, నియోజకవర్గ యువజన అధ్యక్షుడు దూదిమెట్ల సోమేష్‌యాదవ్, సీనియర్ నాయకులు కిషోర్‌చారి, నార్లకంటి బాలయ్య, యాదగిరి బాపు, వనం శ్రీను, ఎండీ.నసీరుద్దీన్, ఆంజనేయులు, వెంకటేష్, అజయ్, నాగేష్, యాదగిరి, డీజే రమేష్, జయం చారి, శౌరి రాజ్, శివ్‌రాజ్, సతీష్, కేదార్‌నాథ్, వైద్యనాథ్‌తో పాటు ఆయా కాలనీలకు చెందిన ప్రజలు పాల్గొన్నారు.

# కుటుంబ వ్యవస్థకు మూల ఆధారం పెద్దవారే




### - ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్ ఆర్ దిలీప్ కుమార్ నాయక్ న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం.

భూపాలపల్లి అక్టోబర్ 01 (విజన్ ఆంధ్ర ) కుటుంబ లో పెద్దవారిని నిర్లక్ష్యం చేయడం తగదని వారి హక్కులకు భంగం వాటిల్లకూడదని ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్. ఆర్. దిలీప్ కుమార్ నాయక్ అన్నారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక వృద్ధాశ్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జడ్జి గారు మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ ఆక్ట్ ప్రకారం వారికి కల్పించబడినటువంటి హక్కులకు భంగం వాటిల్లకూడదని పేర్కొన్నారు. వయోవృద్ధుల సంక్షేమం కోసం పథకాలు ఉన్నాయని తెలిపారు. వారిపై హింసకు పాల్పడితే చట్టాలు కఠినంగా శిక్షిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోర్టు పరిపాలనాధికారి పారిజాతం, సంస్థ నిర్వాహకురాలు శైలజ, సూపరిండెంట్ రఘురాం, సీనియర్ అసిస్టెంట్ సురేందర్, టైపిస్ట్ -కమ్- అసిస్టెంట్ అంబాల దేవేందర్, గోపాల్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలకు ఇంధనపల్లి పాఠశాల విద్యార్థులు ఎంపిక

## జోనల్ స్థాయి పోటీలలో 13 పథకాలు కైవసం

జన్నారం, అక్టోబర్ 01 (విజన్ ఆంధ్ర) : నాలుగు జిల్లాల జోనల్ స్థాయి రెజ్లింగ్ పోటీలలో ఇంధనప ల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కన బరచి 13 పథకాలతో పాటు రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీలకు ఎంపికైయ్యారు. ఆదిలాబాద్ జిల్లా కేం ద్రంలోని ఇందిర ప్రియదర్శిని స్టేడియంలో ఇటీవల జరిగిన 4 జిల్లాల జోనల్ స్థాయి రెజ్లింగ్ పోటీలలో జన్నారం మండలంలోని ఇంధనపల్లి గ్రామంలో ఉ న్న జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన వి ద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరచి 13 పథకాలు
సాధించి రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలకు ఎంపికైన ట్లు గురువారంరోజున పాఠశాల ప్రధానోపాధ్యా యులు (ఇంచార్జి మండల విద్యాధికారి) బి. రాజేం దర్, పిడి శివనూరి తిరుపతిలు తెలిపారు.అండర్ 17 విభాగంలో స్వామి, దివ్య, ప్రతిమ అండర్ 14 విభాగంలో పి. రిషిత, అయాన్ లు ప్రథమ స్థానం సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపిక కాగా, ఐదుగురు విద్యార్థులు ద్వితీయ స్థానం, మరో ముగ్గురు వి ద్యార్థులు తృతీయ స్థానాలలో నిలిచి మొత్తం 13 పథకాలు



సాధించారని తెలిపారు. విద్యార్థుల ఎం పిక పట్ల ఉపాధ్యాయులు, ఏఎంసి చైర్మన్, గ్రామ సర్పంచ్ , ఉపసర్పంచ్ , గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# చింతగూడ గ్రామ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులుగా అరె సత్యం

జన్నారం, అక్టోబర్ 01 (విజన్ ఆంధ్ర) : చింతగూ డ గ్రామ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులుగా అరె సత్యం ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జన్నా రం మండలంలోని చింతగూడ గ్రామానికి చెందిన మున్నూరు కాపు కులస్తులు గురువారం రోజున సమావేశమై గ్రామ సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా అరె సత్యం, ఉపాధ్యక్షులుగా బీరపురి మల్లేష్,చిరినేని
సురేష్ లు, ప్రధాన కార్యదర్శిగా కందుల రాజు, కోశాధికారిగా అరె లింగమూర్తి, అకౌంటెంట్ గా పురంశెట్టి సతీష్, కార్యదర్శిగా అరె శ్రీనివాస్, సహా యక కార్యదర్శిగా ఇమ్మిడిశెట్టి సత్తన్న, ప్రచార కా ర్యదర్శిగా పొనగంటి ప్రవీణ్, స్పీకర్ గా అరె యు గంధర్, సోషల్ మీడియా ఇంచార్జిగా కస్తూరి దు బ్బాయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సం దర్భంగా నూతన కార్యవర్గాన్ని పలువురు కుల పె ద్దలు శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపా రు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి సూతరి వినయ్, పిఏసీఎస్ చైర్మన్ నసాని రాజన్న, అరె శిరీష్ కుమార్, సురేష్, రాకేష్, తిరుపతి, కుల పెద్దలు పాల్గొన్నారు.



# సంజీవయ్య నగర్‌లో మళ్లీ కుంగిన మ్యాన్‌హోళ్లు!

### - సంజీవయ్య నగర్‌లో మళ్లీ కుంగిన మ్యాన్‌హోళ్లు!
### -మూడు, నాలుగు చోట్ల భూగర్భ డ్రైనేజీ నిర్మాణాలు దెబ్బతిని ప్రమాదకరంగా మారిన రహదారి
### -ద్విచక్ర వాహనదారులకు తప్పని తిప్పలు.. రద్దీ వేళల్లో మరింత పెరుగుతున్న ట్రాఫిక్ సమస్య
### - భారీ వాహనాల రాకపోకలతో తరచూ ఇదే పరిస్థితి.. పకడ్బందీ పునర్నిర్మాణానికి స్థానికుల డిమాండ్

కుత్బుల్లాపూర్, అక్టోబర్ 2 (విజన్ ఆంధ్ర): చింతల్––సుచిత్ర ప్రధాన రహదారికి అనుసంధానంగా ఉన్న సంజీవయ్య నగర్‌లో భూగర్భ డ్రైనేజీ మ్యాన్‌హోళ్ల సమస్య మళ్లీ తెరపైకి వచ్చింది. ప్రధాన రహదారిపై మూడు, నాలుగు ప్రాంతాల్లో మ్యాన్‌హోల్ నిర్మాణాలు కుంగిపోవడంతో రహదారి గుంతలు, ఎత్తుపల్లాలతో ప్రమాదకరంగా మారింది. దీంతో ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఉదయం వేళల్లో స్కూల్ బస్సులు, ఆటోలు, ద్విచక్ర వాహనాల రాకపోకలు అధికంగా ఉండటంతో కుంగిన మ్యాన్‌హోళ్ల వద్ద వాహనాలు నెమ్మదిగా వెళ్లాల్సి వస్తోంది. దీంతో రద్దీ మరింత పెరిగి ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోందని స్థానికులు చెబుతున్నారు. చింతల్ నుంచి సుచిత్ర వైపు వెళ్లే ప్రధాన రహదారికి సంజీవయ్య నగర్‌తో పాటు పలు కాలనీలు, బస్తీలు అనుసంధానమై ఉండటంతో ఈ మార్గంలో నిత్యం వాహనాల రాకపోకలు ఎక్కువగా ఉంటాయి.

ఇటీవల ఈ ప్రాంతంలో వివిధ నిర్మాణ పనులు కొనసాగుతుండటంతో భవన నిర్మాణ సామగ్రిని తరలించే భారీ వాహనాల రాకపోకలు కూడా పెరిగాయి. నిత్యం భారీ వాహనాలు ప్రయాణించడం వల్ల మ్యాన్‌హోళ్లపై అధిక భారం పడుతోందని, ఫలితంగా నిర్మాణాలు తరచూ దెబ్బతింటున్నాయని స్థానికులు పేర్కొంటున్నారు.

ప్రమాదాలకు కారణమవుతున్న కుంగిన మ్యాన్‌హోళ్లు

కుంగిపోయిన మ్యాన్‌హోళ్ల వద్ద రహదారి దిగబడటంతో వాహనదారులు అప్రమత్తంగా ప్రయాణించాల్సి వస్తోంది. ముఖ్యంగా



ద్విచక్ర వాహనాలు కుంగిన ప్రాంతాలను తప్పించుకునే క్రమంలో అదుపుతప్పే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాత్రివేళల్లో ఈ ప్రాంతాలు స్పష్టంగా కనిపించకపోవడంతో ప్రమాద ముప్పు మరింత పెరుగుతోందని చెబుతున్నారు.

రద్దీ సమయాల్లో వాహనాలు నెమ్మదిగా వెళ్లాల్సి రావడంతో ఇరువైపులా వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్ సమస్య తలెత్తుతోందని వాపోతున్నారు.

తాత్కాలిక మరమ్మతులతో ప్రయోజనం ఏంటి?

గతంలోనూ ఇదే ప్రాంతంలో మ్యాన్‌హోళ్లు దెబ్బతినడం, మరమ్మతులు చేపట్టడం.. కొంతకాలానికే మళ్లీ కుంగిపోవడం జరుగుతోందని స్థానికులు చెబుతున్నారు. పైపైన తాత్కాలిక మరమ్మతులు చేపట్టడం వల్ల సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడం లేదని పేర్కొంటున్నారు.

మ్యాన్‌హోల్ నిర్మాణాల నాణ్యత, పునాది బలం, రహదారిపై పడుతున్న వాహనాల భారాన్ని అధికారులు సమగ్రంగా పరిశీలించాలని కోరుతున్నారు. భవిష్యత్తులో మళ్లీ ఇదే సమస్య తలెత్తకుండా నిర్మాణ ప్రమాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

పకడ్బందీగా పునర్నిర్మించాలి

ఇప్పటికైనా సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టి కుంగిపోయిన మ్యాన్‌హోళ్లను పకడ్బందీగా పునర్నిర్మించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రధాన రహదారిపై భారీ వాహనాల రాకపోకలను దృష్టిలో ఉంచుకుని నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా మ్యాన్‌హోల్ నిర్మాణాలు చేపట్టాలని కోరుతున్నారు.

తరచూ మరమ్మతులు చేసే పరిస్థితి లేకుండా శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు, వాహనదారుల భద్రతకు అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ప్రగతి నగర్‌లో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం!



- రూ.12 లక్షల సీఎంసీ నిధులతో జయ ఆర్కేడ్--వింధ్య ఫ్రైడ్ వరకు అభివృద్ధి పనులు
- శంకుస్థాపన చేసిన కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి
- ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం: హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 1 (విజన్ ఆంధ్ర): 276 ప్రగతి నగర్ డివిజన్‌లో సీసీ రోడ్డు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. జయ ఆర్కేడ్ నుంచి వింధ్య ఫ్రైడ్ వరకు సుమారు రూ.12 లక్షల సీఎంసీ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం, పార్టీ నాయకత్వం పనిచేస్తున్నాయని తెలిపారు. స్థానిక ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. నియోజకవర్గంలో మౌలిక వసతుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని చెప్పారు. బొమ్ము వెంకటేశ్వర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకులు, స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల దారిని కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

- పనులు త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు న్యాయం చేయాలి

-మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి..

భూపాలపల్లి అక్టోబర్ 01 (విజన్ ఆంధ్ర) చిట్యాల మండలం, వెంచరామి గ్రామంలో గత ప్రభుత్వ హయాంలో మంజూరైన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి గారు ఈ రోజు సందర్శించి పరిశీలించారు.

డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక, సిమెంట్, కంకర తదితర నిర్మాణ సామగ్రిని తరలించేందుకు ఉన్న దారిని కొంతమంది కబ్జా చేయడంతో నిర్మాణ పనులు ముందుకు సాగడం లేదని స్థానికులు దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ..డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం పూర్తయితే పేద కుటుంబాలకు సొంతింటి కల నెరవేరుతుందని, కేవలం దారి సమస్య కారణంగా పనులు నిలిచిపోవడం బాధాకరమన్నారు.

ప్రభుత్వానికి సంబంధించిన దారిని ఎవరైనా అక్రమంగా కబ్జా చేస్తే అధికారులు వెంటనే స్పందించి, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయంపై చిట్యాల మండల తహసీల్దార్‌తో ఫోన్ ద్వారా మాట్లాడి, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు వెళ్లే దారిని పరిశీలించి, కబ్జా సమస్యను తక్షణమే పరిష్కరించాలని, అవసరమైన చట్టపరమైన చర్యలు తీసుకొని నిర్మాణ పనులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని కోరారు. లబ్ధిదారుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని దారి సమస్యను త్వరితగతిన పరిష్కరించి, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణ పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

లబ్ధిదారులకు న్యాయం జరిగే వరకు సమస్య పరిష్కారం కోసం పని చేస్తామన్నారు.

# ఉచిత విద్య.. వైద్యం అందరికీ అందుబాటులోకి తేవాలి!

- ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రులను బలోపేతం చేయడంలో పాలకులు విఫలం
- అవసరం లేని పథకాలతో ప్రజలను మభ్యపెడుతున్నారన్న యుఎస్ఎఫ్ఐ ఆరోపణ
- విద్య, వైద్య రంగాలకు బడ్జెట్‌లో నిధులు పెంచాలని డిమాండ్




కుత్బుల్లాపూర్, అక్టోబర్ 1, (విజన్ ఆంధ్ర): ప్రజలకు అత్యంత అవసరమైన ఉచిత విద్య, ఉచిత వైద్యాన్ని అందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని యుఎస్ఎఫ్ఐ మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు ఎం. చంద్రకాంత్ విమర్శించారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజల భవిష్యత్తుకు, ప్రాణాలకు సంబంధించిన విద్య, వైద్య రంగాలను బలోపేతం చేయాల్సిన ప్రభుత్వాలు.. వివిధ ఉచిత పథకాలను ప్రకటిస్తూ ప్రజలను మభ్యపెడుతున్నాయని చంద్రకాంత్ ఆరోపించారు. ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ ఆసుపత్రులకు అవసరమైన స్థాయిలో నిధులు కేటాయించి మౌలిక వసతులు కల్పించకుండా కార్పొరేట్ విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యం ఇస్తున్నాయని విమర్శించారు. దీంతో పేద, మధ్యతరగతి కుటుంబాలపై విద్య, వైద్య ఖర్చుల భారం పెరుగుతోందన్నారు. ప్రైవేటు విద్యాసంస్థల్లో అధిక ఫీజులు చెల్లించలేక, ప్రైవేటు ఆసుపత్రుల్లో వైద్య ఖర్చులు భరించలేక అనేక కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. ప్రజలకు విద్య, వైద్యం అందుబాటులో ఉండేలా ప్రభుత్వ రంగ వ్యవస్థలను బలోపేతం చేయాల్సిన బాధ్యత పాలకులపై ఉందన్నారు. ప్రతి పేద విద్యార్థికి నాణ్యమైన విద్య, ప్రతి పేద కుటుంబానికి మెరుగైన వైద్యం అందేలా చర్యలు చేపట్టాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్య, వైద్య రంగాలకు బడ్జెట్‌లో నిధులు పెంచి, మౌలిక వసతులను మెరుగుపరచాలని యుఎస్ఎఫ్ఐ తరపున డిమాండ్ చేస్తున్నట్లు చంద్రకాంత్ తెలిపారు.

# పద్మానగర్‌లో వార్డు సమస్యలపై అధికారుల సమీక్ష!

- రహదారులు, పారిశుద్ధ్యం, మురుగునీరు, దోమల నివారణపై చర్చ
- వీధిదీపాల సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచనలు
- అభివృద్ధికి ప్రజల సూచనలు తీసుకోవడమే లక్ష్యం : డిప్యూటీ కమిషనర్ శంకర్ సింగ్





కుత్బుల్లాపూర్, అక్టోబర్ 1 (విజన్ ఆంధ్ర): వార్డు స్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టే దిశగా కుత్బుల్లాపూర్ జోన్ జీడిమెట్ల సర్కిల్ అధికారులు ముందడుగు వేశారు. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డాక్టర్ జి. శ్రీజన, ఐఏఎస్ ఆదేశాల మేరకు 'వన్ డే--ఎవరీ వార్డు' కార్యక్రమంలో భాగంగా 285--పద్మానగర్ వార్డులోని మాణిక్యనగర్ కమ్యూనిటీ హాల్‌లో రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. జీడిమెట్ల సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డి. శంకర్ సింగ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వార్డులోని వివిధ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలపై అధికారులతో పాటు సంక్షేమ సంఘాల ప్రతినిధులు చర్చించారు. ప్రధానంగా రహదారుల పరిస్థితి, పారిశుద్ధ్యం, మురుగునీటి సమస్యలు, దోమల నివారణ, వీధిదీపాల నిర్వహణ తదితర అంశాలను సమావేశంలో ప్రస్తావించారు. వార్డు అభివృద్ధికి సంబంధించి స్థానికులకు ఉన్న సమస్యలను అధికారులు తెలుసుకోవడంతో పాటు, ఆయా సమస్యల పరిష్కారానికి అవసరమైన సూచనలు, సలహాలను ఇవ్వాలని రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులను కోరారు. ప్రజల భాగస్వామ్యంతో వార్డు సమస్యలను గుర్తించి ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్లు ఉదయ్ కుమార్, సునీత, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ దుర్గా ప్రసాద్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎన్. అభిరామ్, పారిశుద్ధ్య విభాగం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శివ ప్రకాష్, అసిస్టెంట్ ఇంజినీర్ సాయి లిఖిత సేన్, ఇన్‌చార్జి శానిటరీ సూపర్‌వైజర్ జిలానీ పాషా తదితరులు పాల్గొన్నారు.

# టైగర్ జోన్ రద్దు చేయాలని చేస్తున్న దీక్షకు ట్రాక్టర్ డ్రైవర్ల మద్దతు



జన్నారం, అక్టోబర్ 01 (విజన్ ఆంధ్ర) : టైగర్ జోన్ రద్దు చేయాలని చేస్తున్న రిలే నిరాహారదీక్షకు ట్రాక్ట ర్ డ్రైవర్లు మద్దతు తెలిపి దీక్షలో పాల్గొన్నారు. క వ్వాల్ టైగర్ జోన్ ను రద్దు చేయాలని జన్నారం మండలకేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు పోనకల్ గ్రామానికి చెందిన సామాజిక పోరాట స మితి కన్వీనర్ శ్రీరాముల భూమాచారి చేస్తున్న రిలే నిరాహారదీక్ష 40వ రోజులో భాగంగా గురువారం రోజున మండలంలో ని కామన్ పల్లి, దేవునిగూడ ,చర్లపల్లి గ్రామాలకు చెందిన రామాంజనేయ ట్రాక్టర్ డ్రైవర్స్ అసోసియేషన్ సభ్యులు సంఘీభావం తె లిపి దీక్షలో పాల్గొన్నారు . ఈ సందర్భంగా అసోసి యేషన్ అధ్యక్షులు గొర్రె మధుకర్ మాట్లాడుతూ ఈ రోజు భూమచారి ఒక్కరే అనుకుంటే అది పొర పాటని ప్రజలంతా కలిసి వచ్చే తరుణం ముందుం ది అని అన్నారు. ఈ సమస్యను అంత దూరం వె ళ్ళనివ్వకుండా సత్వరమే పరిష్కరించాలి లేనిప క్షంలో రాబోవు పరిణామాలు ఎదు ర్కోవడం ఎవరి తరం కాదని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో అ సోసియేషన్ సభ్యులు సిదర్ల రాజు, రాకేష్, శాంతి, నరేష్, క్రాంతి, దేవుసింగ్, వెంకటేష్, జగన్, పలువు రు పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసి కాంగ్రెస్‌లోకి చేరిన బీఆర్ఎస్ నేతలు



స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 01, (విజన్ ఆంధ్ర) : స్టేషన్ ఘన్‌పూర్ మండలంలోని అక్కపల్లిగూడెం గ్రామానికి చెందిన సుమారు 20 మంది బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు యార కొమురెల్లి ఆధ్వర్యంలో గురువారం హన్మకొండ కనకదుర్గ కాలనీలోని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య నివాసంలో చేరారు. ఎంపీ కడియం కావ్య వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు అన్ని వర్గాల ప్రజలు ఆసక్తి చూపుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేద ప్రజలకు ప్రయోజనం చేకూరుస్తున్నాయని తెలిపారు. స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తూ, అందరం కలిసి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బొమ్మగాళ్ల పెత్రు, యార్ల మైపాల్, చిన్నోజు జీవన్, కూసరాజు, అనుముల అనిల్, అనుముల అశోక్, బొమ్మగాళ్ల అఖిల్, బొమ్మగాళ్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కడ్పల్, పోచాపూర్‌లో గ్రామీణ ఉపాధి పనులను పరిశీలించిన కేంద్ర బృందం



సిర్గాపూర్ విజన్ ఆంధ్ర అక్టోబర్ 1 : సిర్గాపూర్ మండలంలోని కడ్పల్, పోచాపూర్ గ్రామ పంచాయతీలలో జరుగుతున్న గ్రామీణ ఉపాధి పనులను కేంద్ర బృందం సభ్యులు శివశంకర్, కిరణ్ పరిశీలించారు. పనుల నాణ్యత, పురోగతి, కూలీలకు అందుతున్న ఉపాధిని పరిశీలించి, కూలీలతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కమిషనర్ శ్రీలక్ష్మి, అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి బాలరాజ్, సహాయ ప్రాజెక్టు అధికారి విజయలక్ష్మి, ఎంపీడీవో అండాలమ్మతో పాటు కడ్పల్ సర్పంచ్ విమల, పోచాపూర్ సర్పంచ్ మారుతి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పోషకాహారం అందించడమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయం

## హుస్నాబాద్ మున్సిపల్ చైర్మన్ దండి లక్ష్మి

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర అక్టోబర్ 1 : ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు పోషకాహారం అందించడమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మున్సిపల్ చైర్మన్ దండి లక్ష్మి పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో హాజరు శాతాన్ని పెంపొందించడంతోపాటు విద్యార్థులకు పోషకాహారాన్ని అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిన అల్పాహార, మధ్యాహ్న భోజన పథకాన్ని గురువారం ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ప్రారంభించారు. మున్సిపల్ చైర్మన్ దండి లక్ష్మి మాట్లాడుతూ ఈ పథకం ద్వారా విద్యార్థుల ఆరోగ్యం మెరుగుపడడంతో పాటు చదువుపై మరింత శ్రద్ధ పెట్టే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. అల్పాహారం మధ్యాహ్న భోజనం విద్యార్థులకు పోషకాహారం లభించడంతోపాటు తరగతులకు క్రమం తప్పకుండా హాజరు కావడానికి అవకాశం ఉంటుందన్నారు. ఆరోగ్యకరమైన విద్యార్థి, బలమైన భవిష్యత్తు అనే లక్ష్యంతో ప్రారంభమైన ఈ కార్యక్రమం విద్యార్థుల సంక్షేమానికి ఒక ముఖ్యమైన ముందడుగుగా నిలుస్తుందన్నారు. విద్యార్థులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని చదువుపై మక్కువ పెంచుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చిత్తారి పద్మ, కౌన్సిలర్లు వరప్రసాద్,బొలిశెట్టి రాజు, పిల్లి



తిరుపతి, కేశవేణి రమేష్, బూరుగు లతకిష్టస్వామి, కొండా రజిత, కోఆప్షన్ మేంబర్ ఎండి హసన్, సరోజన, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వడ్డేపల్లి వెంకటరమణ ,కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.ఎస్. రాజు, యస్.సత్యనారాయణ,

వి రజని, బి.ఎల్లయ్యా, బి.వాల్య, ఎస్. వెంకట ముత్యం, సిహెచ్.విద్యాసాగర్ పి.చంద్రమోహన్, టి. రణధీర్ కుమార్, ఎస్. అశోక్,ఆర్ వెంకటేష్, ఏ. మమత, గ్రంథ పాలకులు ఆర్.వాసవి, వెంకటసాయి,శ్వేత మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# పిఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## -- సోలార్ విద్యుత్ తో అదనపు ఆదాయం

## -- ఎన్పీడిసిఎల్ డీఈ సారయ్య

స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 01, (విజన్ ఆంధ్ర) : కేంద్ర ప్రభుత్వ సహకారంతో చేపడుతున్న పిఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎన్పీడీసీఎల్ స్టేషన్ ఘన్‌పూర్ డీఈ బి సారయ్య అన్నారు. గురువారం మున్సిపల్ పట్టణ కేంద్రంలోని ఎన్పీడీసీఎల్ సబ్ డివిజన్ కార్యాలయంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో సేవా సేతు కార్యక్రమం నిర్వహించారు. మూడు రోజుల పాటు కొనసాగనున్న సోలార్ విద్యుత్ ఉత్పత్తిపై అవగాహన కార్యక్రమంలో భాగంగా గురువారం వినియోగదారులకు అవగాహన కల్పించారు. అనంతరం ఏడీఈ పి. రణధీర్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సారయ్య మాట్లాడుతూ సోలార్ విద్యుత్ ఉత్పత్తి ద్వారా వినియోగదారులు విద్యుత్ ఖర్చులను తగ్గించుకోవడంతో పాటు, మిగులు విద్యుత్‌ను విద్యుత్ సంస్థకు విక్రయించి అదనపు ఆదాయం పొందవచ్చని అన్నారు. గృహ వినియోగదారులు తమ ఇళ్ల రూఫ్‌టాప్‌పై సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేసుకోవచ్చని అన్నారు. దీని ద్వారా నెలకు 360 యూనిట్ల వరకు విద్యుత్ ప్రయోజనం పొందవచ్చని తెలిపారు. వినియోగం అనంతరం మిగిలిన విద్యుత్‌ను సంస్థకు విక్రయించడం ద్వారా అదనపు ఆదాయం పొందే అవకాశం ఉందని అన్నారు. సొంత పెట్టుబడి లేకుండానే ప్రభుత్వం అందించే రాయితీతో పాటు బ్యాంకు రుణ సదుపాయాన్ని వినియోగించుకొని సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకోవచ్చని తెలిపారు. సోలార్ విద్యుత్ వినియోగం వల్ల విద్యుత్‌ను ఆదా చేయడంతో పాటు పర్యావరణ



కాలుష్యాన్ని తగ్గించవచ్చన్నారు. 3 కిలోవాట్ల సోలార్ వ్యవస్థ ఏర్పాటుకు ఎలాంటి జామీను అవసరం లేకుండా బ్యాంకులు రుణాలు అందిస్తున్నాయని వివరించారు. గృహ విద్యుత్ సర్వీసు కలిగి ఉండి, సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు అనువైన సొంత రూఫ్‌టాప్ ఉన్న వారందరూ ఈ పథకానికి అర్హులని తెలిపారు. సోలార్ విద్యుత్ ఉత్పత్తిపై శుక్రవారం, శనివారం కూడా అవగాహన కార్యక్రమాలు కొనసాగుతాయని అన్నారు. గృహ వినియోగదారులు ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని సోలార్ విద్యుత్ ద్వారా లభించే ప్రయోజనాలను తెలుసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో రెడ్కో అధికారులు, యూనియన్ బ్యాంక్, డీసీసీ బ్యాంక్, కెనరా బ్యాంక్ అధికారులు, ఏఈలు రవీందర్, పి శంకర్, శివకుమార్, శ్వేత, సబ్ ఇంజనీర్ సాధన, హరిత, వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

# భోసి కర్ర వినాయక దేవాలయంలో ఘనంగా నవరాత్రి ఉత్సవాలు

తానూర్ : అక్టోబర్ 1 : విజన్ ఆంధ్ర: భోసి గ్రామంలోని శ్రీ వరసిద్ధి కర్ర వినాయక దేవాలయంలో 2026 నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సామాజిక సమరసత వేదిక తెలంగాణ రాష్ట్ర ప్రముఖ్ అప్పాల ప్రసాద్ భోసి గ్రామాన్ని సందర్శించి దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామపంచాయతీ ప్రతినిధులు, వీడీసీ సభ్యులు, ఆర్మీ జవాన్లు, భజన మండళ్ల సభ్యులు, ప్రకృతి వ్యవసాయదారులను ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా అప్పాల ప్రసాద్ మాట్లాడుతూ.. భోసి గ్రామం ఆదర్శవంతమైన గ్రామమని, కుల, వర్గ భేదాలకు అతీతంగా గ్రామస్తులంతా ఐక్యంగా గణేష్ ఉత్సవాలు నిర్వహించడం



అభినందనీయమన్నారు. సనాతన ధర్మం, హిందూ సంస్కృతి, సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఇందూరు జిల్లా సామాజిక సమరసత వేదిక కన్వీనర్ డాక్టర్ శీను నాయక్, నిర్మల్ జిల్లా కన్వీనర్ ఆసం వార్ సాయినాథ్ మాట్లాడుతూ ధర్మం, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు అందరూ ఐక్యంగా కృషి చేయాలని అన్నారు.

### దేవాలయ హుండీకి రూ.51 వేల విరాళం

శ్రీమతి కారగిరి లక్ష్మీ, కారగిరి ఎంకన్న కుమార్తె, కొత్తగా ఏర్పాటు చేయనున్న హుండీ కోసం శ్రీ వరసిద్ధి కర్ర వినాయక స్వామి దేవాలయానికి రూ.51,000 విరాళంగా అందించారు. ఈ సందర్భంగా దేవాలయ చైర్మన్ ఉత్తంబాలే రావు, ఉపసర్పంచ్ సల్ల లక్ష్మణ్, కమిటీ సభ్యులు, వార్డు సభ్యులు, వీడీసీ సభ్యులు, గ్రామస్తులు లక్ష్మిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సుజన్ రెడ్డి, దేవాలయ కమిటీ సభ్యులు, యువకులు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు, భోసి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



కాటారం డివిజన్ ప్రతినిధి, అక్టోబర్ 1 (విజన్ ఆంధ్ర ): విద్యార్థులకు పౌష్టిక ఆహారంతో కూడిన సమతుల భోజనాన్ని అందించాలని తాసిల్దార్ నాగరాజు అన్నారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల విద్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పంట గదులను పరిశీలించాలి. అపరిశుభ్ర వాతావరణం లేకుండా ఉండాలని సిబ్బందికి సూచించారు. అలాగే స్టార్ రూంను పరిశీలించారు. పాఠశాల ఆవరణ ఆటలు ఆడుకునేందుకు అనుకూలంగా తీర్చిదిద్దాలని గుర్తించారు. దూర ప్రాంతాల నుంచి తల్లిదండ్రులను వదిలి గురుకుల పాఠశాలల్లో విద్యార్జన కోసం వస్తున్న విద్యార్థుల పట్ల బోధన, బోధనేశ్వర సిబ్బంది మానవతా దృక్పథం తో పాటు మంచి సహకారాన్ని అందించాలని తాసిల్దార్ నాగరాజు కోరారు. విద్యతో పాటు మంచి పౌష్టిక ఆహారాన్ని, ఆరోగ్యంగా ఉండేందుకు విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు.

# విద్యార్థులకు పోషకాహారం అందించడమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయం

## హుస్నాబాద్ మున్సిపల్ చైర్మన్ దండి లక్ష్మి

హుస్నాబాద్ : ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు పోషకాహారం అందించడమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మున్సిపల్ చైర్మన్ దండి లక్ష్మి పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో హాజరు శాతాన్ని పెంపొందించడంతో పాటు విద్యార్థులకు పోషకాహారాన్ని అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిన అల్పాహార, మధ్యాహ్న భోజన పథకాన్ని గురువారం ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ప్రారంభించారు. మున్సిపల్ చైర్మన్ దండి లక్ష్మి మాట్లాడుతూ ఈ పథకం ద్వారా విద్యార్థుల ఆరోగ్యం మెరుగుపడడంతో పాటు చదువుపై మరింత శ్రద్ధ పెట్టే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. అల్పాహారం మధ్యాహ్న భోజనం విద్యార్థులకు పోషకాహారం లభించడంతోపాటు తరగతులకు క్రమం తప్పకుండా హాజరు కావడానికి అవకాశం ఉంటుందన్నారు. ఆరోగ్యకరమైన విద్యార్థి, బలమైన భవిష్యత్తు అనే లక్ష్యంతో ప్రారంభమైన ఈ కార్యక్రమం విద్యార్థుల సంక్షేమానికి ఒక ముఖ్యమైన ముందడుగుగా నిలుస్తుందన్నారు. విద్యార్థులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని చదువుపై మక్కువ పెంచుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో



వైస్ చైర్మన్ చిత్తారి పద్మ, కౌన్సిలర్లు వరప్రసాద్,బొలిశెట్టి రాజు, పిల్లి తిరుపతి, కేశవేణి రమేష్, బూరుగు లతకిష్టస్వామి, కొండా రజిత, కోఆప్షన్ మేంబర్ ఎండి హసన్, సరోజన, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వడ్డేపల్లి వెంకటరమణ ,కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.ఎస్. రాజు, యస్.సత్యనారాయణ,వి రజని, బి.ఎల్లయ్య, బి.వాల్య, ఎస్. వెంకట ముత్యం, సిహెచ్.విద్యాసాగర్ పి.చంద్రమోహన్, టి. రణధీర్ కుమార్, ఎస్. అశోక్,ఆర్ వెంకటేష్, ఏ. మమత, గ్రంథ పాలకులు ఆర్.వాసవి, వెంకటసాయి,శ్వేత మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# 'కేసుల వివరాలు ఆన్లైన్లో నమోదు చేయాలి'

## -సీపీ అంబర్ కిషోర్ ఝా

మందమర్రి, అక్టోబర్ 1 (విజన్ ఆంధ్ర) : కేసుల వివరాలతో పాటు సంబంధించిన ఆధారాలను ఎప్పటి కప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా గురువారం మందమర్రి పోలీస్ స్టేషన్ ను సీపీ సందర్శించారు. ఈ సందర్బంగా స్టేషన్లో నమోదవుతున్న కేసులతో పాటు పాత కేసులు,నేరస్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. మాదకద్రవ్యాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మందమర్రి ఎస్సై నరేష్ ను ఆదేశించారు. అలాగే సిబ్బంది పని తీరుపై ఎప్పటికప్పుడు దృష్టి సారించాలని పేర్కొన్నారు. సీపీ వెంట మంచిర్యాల డీసీపీ ఎగ్గడి భాస్కర్,ఎస్సై నరేష్ ఉన్నారు.

# నారాయణ పాఠశాలలో ఘనంగా స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్

## ముఖ్య అతిథిగా డీజీఎం వెంకటరమణారెడ్డి

బైంసా : అక్టోబర్ 01 : విజన్ ఆంధ్ర : బైంసా పట్టణంలోని వినాయక్నగర్లో గల నారాయణ పాఠశాలలో స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ను ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ప్రభు తెలిపారు. కార్యక్రమానికి విశిష్ట అతిథిగా ఆర్అండ్డీ సంగీత, ముఖ్య అతిథిగా నారాయణ విద్యాసంస్థల స్కూల్ విభాగం డిప్యూటీ జనరల్ మేనేజర్ వెంకటరమణారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా డీజీఎం మాట్లాడుతూ విద్యార్థుల నేతృత్వంలో జరిగే ఈ సమావేశం ద్వారా వారు నేర్చుకున్న విషయాలను తల్లిదండ్రులకు స్వయంగా వివరించే అవకాశం లభిస్తుందన్నారు. తద్వారా విద్యార్థుల్లో కమ్యూనికేషన్, ప్రజెంటేషన్ నైపుణ్యాలతో పాటు ఆత్మవిశ్వాసం, బాధ్యత పెంపొందుతాయని తెలిపారు. ప్రిన్సిపాల్ ప్రభు మాట్లాడుతూ విద్యార్థులు తమ అభ్యాసాన్ని ప్రదర్శించే విధానాన్ని తల్లిదండ్రులు ప్రత్యక్షంగా గమనించే అవకాశం కలుగుతుందని అన్నారు. భవిష్యత్తులో



విద్యార్థులు మరిన్ని నూతన నైపుణ్యాలను ప్రదర్శించేలా ప్రోత్సహిస్తామని తెలిపారు.

కార్యక్రమంలో ఈ-కిడ్స్ ఆర్అండ్డీ సంగీత, ఈ-చాంప్స్ ఆర్అండ్డీ వనిత, ఏజీఎం ప్రసాద్, ఈ-కిడ్స్ కోఆర్డినేటర్ వరలక్ష్మి, ఈ-చాంప్స్ కోఆర్డినేటర్ కళ్యాణి, హైస్కూల్ కోఆర్డినేటర్ నరేష్, ఈ-కిడ్స్ వైస్ ప్రిన్సిపాల్ హరిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బాల్కొండ లో డబల్ బెడ్ గందరగోళం

**- అర్ధ రాత్రి లక్కీడ్రా**

**- విచారణ చెయ్యాలని దరఖాస్తూ దారుల డిమాండ్**

బాల్కొండ(నిజామాబాదు జిల్లా) అక్టోబర్ 01:-తెలంగాణ ప్రభుత్వశీ ప్రజా పాలన, గ్రామ సభలు ఏర్పాటు చేయగ డబల్ బెడ్ రూముల కోసం దరఖాస్తుల నమోదు చేసిన రిజిస్టర్లు కనపడ కుండా పోవడమే కాదు మా పేర్లకు ఆన్లైన్ నుంబర్ లేవని
దరఖాస్తూ చేసుకున్న అభ్యర్థులు ఆరోపిస్తూన్నారు.
బాల్కొండ లో 2వ విడుత డబల్ బెడ్ రూముల లక్కీ డ్రా బుధవారం సాయంత్రం రద్దు చేసిన జాబితాను స్థానిక నాయకులు గ్రామ పంచాయతీ లో కూర్చుండి మరో జాబితాను తైయ్యారు చేసారాని ఆజాబి తానే మల్లి రాత్రి 10 గంటలకు లక్కీ డ్రా పేరుతో లబ్ది దారుల ఎంపిక ఎలా చేసారని జిల్లా మానవ హక్కుల కౌన్సిల్ ప్రదీప్ కుమార్, నర్సింగ్ రావు లు ప్రశ్నిస్తు న్నారు. ఇది ఇలా ఉండగా 2వ విడుత డబుల్ బెడ్ రూము అనర్హుల జాబిత మరియు ఆన్లైన్ నంబర్లు ఉన్న వారి (99) మంది లబ్ది దారుల పేర్లు మండల అభివృద్ధి అధికారి




ద్వారా తహసిల్దార్ బాల్కొండ గారికి అంద జేశారు జాబితాలో క్రమ సంఖ్య (01) నుండి(54) ఇంటి నుంబర్ లు ఉండగా క్రమ సంఖ్య (01) నుండి (55)నుండి (99) వర్షకు ఇంటి నెంబర్లు ఎందుకు చూపలేదని ప్రజల ఆరోపణలు ఉన్నాయి. ఆన్లైన్ వ్యవ హారంలో అనర్హుల జబితాలో ఆన్లైన్ నెంబర్ లేకుండానే సీరియల్ నెంబర్ 1 నుండి 407 వరకు ఇంటి నెంబర్లు ఉన్నాయ. కానీ 408 నుండి 987 ఆన్లైన్ నుంబర్లు ఇచ్చి, ఇంటి నెంబర్లు ఇవ్వలేదని,

ప్రజా పాలనలో దరఖాస్తూ చెసుకున్న అభ్యర్థులకు
ఆన్లైన్ లో నమోదు కాకుండా చేయడం ఇదేశీ లాజిక్కో అర్థం కావడం లేదని వారు ప్రశ్నించారు. ఇదే విషయాన్ని సెప్టెంబర్ 25 రోజున జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసారు. బాల్కొండ లో డబల్ బెడ్ రూము ఎంపికలు రాత్రి 10:08 ప్రారంభం వేదికకు ముందే చేరుకున్న లబ్ది దారులు వీరి వెంట లబ్ది దారుల పేర్లను సిఫారసు చేసిన పెద్దలకూడా రావడం విశేషం డబల్ బెడ్ రూమ్ ల ఎంపికల్లో ఆర్థికంగా, వ్యవ సాయ భూములు,ఇల్లు ఉన్న వారికే ఇచ్చుకున్నారని పైగా ముస్లిం మైనారిటీలు బి. సి. లు ఎలా అవుతారని బి. సి. కోటలోనే కాకుండా ముస్లిం మైనారిటీల కోటలో కూడా డబల్ బెడ్ రూములు ఇచ్చుకున్నారని ప్రజలు ప్రశ్నస్తున్నారు. మరో విచిత్రం ఏమంటే ఆర్మూర్ నుండి 3 నెలల క్రితం వచ్చిన వారికి, ప్రభుత్వ ప్రైమరీ స్కూల్ లో పనిచేసే వారికి, వ్యవసాయ భూములు,, ఇల్లతో పాటు ఆర్థికంగా బాగున్నా వాళ్లు,మరో ఇద్దరూ
విలేకరుల బశీదుత్వం వాళ్లకు ప్రైవేట్ ప్రాక్టీస్ డాక్టర్ కుటుంబీకులకు అన్ని రాజ కీయా నాయకుల రక్త సంబందికులకు డబల్ బెడ్ రూము ఎలా వచ్చాయని డబల్ బెడ్ రూములు రాని దరఖాస్తూ దారులు ప్రశ్నిస్తున్నారు.

# కౌట – బి బస్టాండ్ వద్ద స్పీడ్ బ్రేకర్ల ను ఏర్పాటు చేయండి



బోథ్. అక్టోబర్ 01. విజన్ ఆంధ్ర : ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలంను మహారాష్ట్ర తో కలిపే అంతరాష్ట్ర రోడ్డు పై కౌఠ – (బి) గ్రామ బస్టాండ్ సమీపంలో స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలని కోరుతూ గ్రామానికి చెందిన స్వామి వివేకానంద యూత్ ఆధ్వర్యంలో ఆర్ అండ్ బి జిల్లా కార్యనిర్వాహక ఇంజనీర్ రమేష్ కు వినతిపత్రంను గురువారం అందజేశారు. కౌఠ – (బి) గ్రామ పరిధిలో అంతర్రాష్ట్ర రహదారిపై వాహనాల రాకపోకలు అధికంగా ఉండటంతో పాటు, వేగంగా ప్రయాణించే వాహనాల కారణంగా గ్రామస్తులు, విద్యార్థులు, వృద్ధులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని యూత్ సభ్యులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా ప్రమాదాల నివారణకు రహదారిపై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడం అత్యవసరమని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ విషయంపై సానుకూలంగా స్పందించి స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు గురించి అధికారులకు అవసరమైన ఆదేశాలు జారీ చేశారు. త్వరలోనే కౌఠ (బి) గ్రామ పరిధిలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద యూత్ సభ్యులు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివేకానంద యూత్ సభ్యులు అబ్దుల్ రావుఫ్, వెండి పృథ్వీ లతో పాటు ప్రముఖ పోటీ పరీక్షల నిపుణులు బద్దం పురుషోత్తం రెడ్డి , రమణ గౌడ్ గొడిసెల కలరు.

# బీసీ హక్కుల సాధన సమితి మహాసభలను విజయవంతం చేయండి

## -జిల్లా మహాసభల కరపత్రాల ఆవిష్కరణ

నల్లబెల్లి,అక్టోబర్ 1(విజన్ ఆంధ్ర): ఈ నెల 16న వరంగల్ పట్టణంలోని శిలానగర్ రాజశ్రీ గార్డెన్‌లో నిర్వహించనున్న బీసీ హక్కుల సాధన సమితి 2వ జిల్లా మహాసభలకు బీసీలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో గురువారం బీసీ నాయకులతో కలిసి సంబందిత కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....... దేశవ్యాప్తంగా జరుగుతున్న జనాభా లెక్కలతో పాటు బీసీల కులాల వారీగా జనాభా లెక్కలు చేపట్టి, ప్రతి కులానికి ప్రత్యేక యూనిక్ నంబర్ కేటాయించాలని డిమాండ్ చేశారు. జనాభా ప్రాతిపదికన విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థలు, అసెంబ్లీ, పార్లమెంట్, బడ్జెట్‌లో బీసీలకు తగిన వాటా కల్పించాలన్నారు. బీసీల హక్కుల సాధనకు భవిష్యత్ కార్యాచరణ రూపొందించేందుకు రాజకీయ పార్టీలకు అతీతంగా 12 మండలాల నుంచి వందలాది మంది ప్రతినిధులు మహాసభలకు హాజరుకానున్నారని తెలిపారు. మహాసభల



విజయవంతానికి పోస్టర్లు, మైక్ ప్రచారం, ప్రచార జాతా తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొత్తపల్లి కోటిలింగాచారి, పరికి కోర్నేలు, కడియాల క్రాంతికుమార్, బొడ్డుల దశరథం, పున్నం రాజు, మేరగుర్తు సారయ్య, పరికి బాబురావు, పరికి సత్యం, దిండు భరత్ తదితరులు పాల్గొన్నారు.

# నాలుగైదేళ్లుగా మిషన్ భగీరథ నీళ్లు రావడం లేదు

## సర్వసభ్య సమావేశంలో ఏఈని ప్రశ్నించిన అబ్దుల్లాపూర్ సర్పంచ్ దడిగే జయలలిత

లోకేశ్వరం : అక్టోబర్ 1 : విజన్ ఆంధ్ర : అబ్దుల్లాపూర్ గ్రామంలో మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికీ నీటి కనెక్షన్లు ఏర్పాటు చేసినప్పటికీ గత నాలుగైదేళ్లుగా నీటి సరఫరా జరగడం లేదని గ్రామ సర్పంచ్ దడిగే జయలలిత అన్నారు. గ్రామ ప్రజలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆమె పేర్కొన్నారు. గ్రామంలో మిషన్ భగీరథ నీటి కనెక్షన్లు ఉన్నప్పటికీ వాటి ద్వారా నీరు రాకపోవడంతో ప్రజలు ఇతర నీటి వనరులపై ఆధారపడాల్సి వస్తోందని సర్పంచ్ తెలిపారు. ఈ సమస్యను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం కాలేదని ఆమెపేర్కొన్నారు.

ఇదే విషయాన్ని సర్వసభ్య సమావేశంలో మిషన్ భగీరథ ఏఈని సర్పంచ్ దడిగే జయలలిత ప్రశ్నించారు. కనెక్షన్లు ఇచ్చి సంవత్సరాలు గడుస్తున్నా నీటి సరఫరా ఎందుకు జరగడం లేదని అధికారులను నిలదీశారు. గ్రామ ప్రజలకు తాగునీరు అందించడం అత్యంత ప్రాధాన్య అంశమని, సమస్యను వెంటనే పరిష్కరించి మిషన్ భగీరథ నీటి సరఫరాను



పునరుద్ధరించాలని ఆమె కోరారు. గ్రామంలోని నీటి సరఫరా వ్యవస్థను పరిశీలించి, సాంకేతిక సమస్యలు ఉంటే వాటిని వెంటనేపరిష్కరించాల ని అధికారులను సర్పంచ్ కోరారు. ప్రజలకు నిరంతరాయంగా తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# స్వచ్ఛతతోనే ఆరోగ్యకర సమాజం స్వచ్ఛతా హి సేవా -2026 కార్యక్రమంలో ఎల్‌డీఎం నాగరాజు.

భూపాలపల్లి అక్టోబర్ 01 (విజన్ ఆంధ్ర ) స్వచ్ఛత, పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించడంతో పాటు పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన పరిసరాల నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ (ఎల్‌డీఎం) బి. నాగరాజు అన్నారు. స్వచ్ఛతా హి సేవా–2026లో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో బ్యాంకింగ్ రంగ ప్రతినిధులు, ఫైనాన్షియల్ లిటరసీ సెంటర్ (సీఎఫ్ఎల్) సభ్యుల ఆధ్వర్యంలో స్వచ్ఛత కార్యక్రమ నిర్వహించారు. ఈ సందర్భంగా పరిసరాలను శుభ్రపరిచే కార్యక్రమాలతో పాటు పరిశుభ్రత, వ్యర్థాల నిర్వహణ, పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భూపాలపల్లి శాఖ మేనేజర్ బి. ప్రవీణ్, మంజూర్‌నగర్ శాఖ మేనేజర్ రాజాబాబు, ఎల్‌డీఎం బి. నాగరాజు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు, సీఎఫ్ఎల్ సభ్యులు డి. శ్రీనివాస్, సురేష్, ఎన్. రాహుల్ తదితరులు పాల్గొని స్వచ్ఛత కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు. స్వచ్ఛత అనేది కేవలం ప్రభుత్వ కార్యక్రమం మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని ఎల్‌డీఎం నాగరాజు పేర్కొన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, చెత్తను నిర్దేశిత ప్రదేశాల్లోనే వేయడం, వ్యర్థాలను సక్రమంగా నిర్వహించడం, పర్యావరణ పరిరక్షణలో ప్రజలు భాగస్వాములు కావాలని ఆయన సూచించారు. బ్యాంకింగ్ సంస్థలు, సీఎఫ్ఎల్ వంటి సంస్థలు సామాజిక బాధ్యతలో భాగంగా స్వచ్ఛత కార్యక్రమాల్లో భాగస్వాములు కావడం అభినందనీయమని, ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగించడం ద్వారా పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి దోహదపడవచ్చని తెలిపారు.

# ఓటర్ల జాబితాపై సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట వామపక్షాల నిరసన..

బెల్లంపల్లి అక్టోబర్ 1 విజన్ ఆంధ్ర: ఎస్ , ఐ, ఆర్ ప్రక్రియను నిలిపివేసి, ఈ ప్రక్రియలో ఓటు హక్కు కోల్పోయిన అర్హులైన ఓటర్ల పేర్లను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో గురువారం బెల్లంపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం సబ్ కలెక్టర్ మనోజ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వామపక్ష నాయకులు మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం అర్హత కలిగిన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించిందన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకమైనదని పేర్కొన్నారు. అయితే ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో పత్రాల సమర్పణ, ధ్రువీకరణ, చిరునామా మార్పులు, వలసలు, సాంకేతిక సమస్యలు తదితర కారణాలతో అర్హులైన ఓటర్లు తమ హక్కును కోల్పోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆందోళన



వ్యక్తం చేశారు. అర్హులైన పౌరుల పేర్లు ఓటర్ల జాబితా నుంచి తొలగించకుండా చర్యలు తీసుకోవాలని, ఇప్పటికే తొలగించబడిన అర్హులైన ఓటర్ల పేర్లను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియను నిలిపివేయాలని, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని లేదా ఆయనను పదవి నుంచి తొలగించాలని కోరారు. డిమాండ్లపై స్పందించకపోతే భవిష్యత్‌లో పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

ధర్నాలో సీపీఐ బెల్లంపల్లి నియోజకవర్గ కార్యదర్శి దాగం మల్లేష్, పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి, సీపీఎం జిల్లా సమితి సభ్యుడు దాగం శ్రీకాంత్, ఎంసీపీఐ(యూ) జిల్లా సహాయ కార్యదర్శి పసుపులేటి వెంకటేష్, సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ నాయకులు రెడ్డి చరణ్, భూమయ్య, బొల్లం సోని, బొల్లం తిలక్ అంబేద్కర్, అక్కెపల్లి బాబు, బొంతల లక్ష్మీనారాయణ, కొండు బానేష్, గుండా చంద్ర మాణిక్యం, డీఆర్ శ్రీధర్, మేకల రాజేశం, రత్నం రాజ్యం, బోర్ల సమ్మయ్య, ప్రహ్లాద్, ఆరెపల్లి రమేష్, స్వామిదాస్, కే. తిరుపతి, మహేందర్‌రెడ్డి, అందుగుల రాజేందర్, మేకల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



# పోగొట్టుకున్న పర్సు బాధితునికి అప్పగింత

మందమర్రి, అక్టోబర్ 1 (విజన్ ఆంధ్ర) : పోగొట్టుకున్న పర్సును సీసీ కెమెరాల సహాయంతో 24 గంటల లోపే కనిపెట్టి బాధితునికి తిరిగి అప్పగించారు రామకృష్ణాపూర్ పోలీసులు. స్థానిక గాంధారి మైసమ్మ దేవాలయం సమీపంలోని హైవే రోడ్డుపై బుధవారం ప్రయాణం చేస్తున్న కాసిపేట మండలానికి చెందిన బెజ్జూరి సంజయ్ సింగరేణి ఉద్యోగి పర్సు పడిపోవడంతో స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. తక్షణమే సీసీ కెమెరాల సహాయంతో పర్సును గుర్తించి గురువారం అందించినట్లు హెడ్ కానిస్టేబులు జంగు తెలిపారు. పోయిన పర్సు తిరిగి అందించినందుకు బాధితుడు సంజయ్ పోలీసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# పరిసరాలు శుభ్రంగా ఉంచుకుందాం: సర్పంచ్ రాజేశ్వర్

కోయిలకొండ, అక్టోబర్ 01 (విజన్ ఆంధ్ర): ?పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని శేరి వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ రాజేశ్వర్ కోరారు. గురువారం శేరి వెంకటాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో పరిశుభ్రత కార్యక్రమం (శ్రమదానం) ఘనంగా నిర్వహించారు.?ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ… ప్రతి వీధిలో పరిసరాలు శుభ్రంగా ఉన్నప్పుడే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.?ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజు కుమార్ అంగన్వాడీ టీచర్లు, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బాసర మండల అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే సమీక్ష

**పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలి: ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్**

బాసర : అక్టోబర్ 01 : విజన్ ఆంధ్ర : బాసర మండల కేంద్రంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ముఖ్యఅతిథిగా హాజరై మండలంలో కొనసాగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులతో ఆయా శాఖల పనితీరు, గ్రామాల్లో నెలకొన్న సమస్యలు, పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

వ్యవసాయం, విద్య, వైద్యం, విద్యుత్, తాగునీరు, పంచాయతీరాజ్, సాగునీటి రంగాలకు సంబంధించిన సమస్యలను అధికారులు సమన్వయంతో సత్వరమే పరిష్కరించాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అందేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.

గ్రామపంచాయతీ, మహిళా సంఘాలు, అంగన్‌వాడీ భవనాల నిర్మాణ పనులను వేగవంతం చేసి నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి



ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజలకు అవసరమైన పనులను గుర్తించి వాటిని ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని సూచించారు.అలాగే అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకుసూచించారు. ప్రజలకు సంబంధించిన సమస్యలను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా అధికారులు పనిచేయాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధికి గ్రామ మ్యాప్ ఎంతో దోహదం – నెల్లుట్ల సర్పంచ్ నర్సింగ రామకృష్ణ

- **నెల్లుట్లలో గ్రామ పటంపై అవగాహన సదస్సు.. నీటి కొరత నివారణే లక్ష్యం!**
- **ఎల్-నినో ముప్పును ఎదుర్కొనేందుకు 'విబి-జీ రామ్ జీ' పథకం ద్వారా నెల్లుట్ల గ్రామ మ్యాప్ రూపకల్పన**
- **రైతులకు ఊట కుంటలపై అవగాహన.. నెల్లుట్ల గ్రామ పంచాయతీ ప్రత్యేక చొరవ**

లింగాల గణపురం అక్టోబర్ 1( విజన్ ఆంధ్ర) : జనగామ జిల్లా లింగాల గణపురం మండలంలోని నెల్లుట్ల గ్రామాభివృద్ధికి గ్రామ మ్యాప్ ఎంతో దోహదపడుతుందని నెల్లుట్ల గ్రామ సర్పంచ్ నర్సింగ రామకృష్ణ అన్నారు. గురువారం నెల్లుట్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆయన ఆధ్వర్యంలో గ్రామ పఠముపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. రాబోయే రోజుల్లో ఎల్-నినో ప్రభావంతో ఏర్పడే నీటి కొరతను అధిగమించేందుకు విబి-జీ రామ్ జీ పథకం ద్వారా ఈ గ్రామ మ్యాప్ను రూపొందించినట్లు అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. మ్యాప్ సహాయంతో గ్రామంలోని కుంటలు, చెరువులు, వ్యవసాయ భూములు,



ఇళ్ల వివరాలను రైతులకు సమగ్రంగా వివరించారు. ఇప్పటికే ఊట కుంటలు ఏర్పాటు చేసుకున్న రైతుల అనుభవాలను పంచుకుంటూ, కొత్తగా ఊట కుంటల ఏర్పాటు విధానం మరియు వాటి ప్రయోజనాలపై అవగాహన కల్పించారు.

ఈ సదస్సులో ఎంపీడీఓ శివశంకర్ రెడ్డి, ఉప సర్పంచ్ దామెర కావ్య ప్రభాకర్, గ్రామపంచాయతీ కార్యదర్శి అనిల్ రాజ్, వార్డ్ మెంబర్లు కొయ్యడ అనిల్ గౌడ్, వేల్పుల శోభారాణి, బొజ్జం సునీత ప్రభాకర్, నల్ల అజయ్, నల్ల విల్సన్, బండారి మమత అశోక్, ఫీల్డ్ అసిస్టెంట్ నల్ల శ్రీనివాస్, గ్రామ రైతులు, ఉపాధి హామీ కూలీలు మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# హుస్నాబాద్ లోని పలు హోటళ్లు, ఫాస్ట్ ఫుడ్ బండ్లపై కల్తీ ఆహారం

– మాగిన నూనెలతో ప్రజల ప్రాణాలతో చెలగాటం

– కానరాని ఫుడ్ ఇన్స్పెక్టర్, అధికారులు

హుస్నాబాద్ అక్టోబర్ 1 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఆహార భద్రత అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఆహార పదార్థాల కల్తీ ఆహార దందా రోజురోజుకూ

పెచ్చుమీరుతోంది. హుస్నాబాద్ పరిధిలోని హోటళ్లు, స్ట్రీట్ ఫుడ్ సెంటర్లలో తయారీకి ఉపయోగించే నూనెలు,పిండి, మసాలాలు తదితర వస్తువులన్నీ చాలా వరకూ కల్తీవే,తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభం పొందేందుకు చిరు వ్యాపారులు కల్తీ సరుకులను విరివిగా వాడుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. స్థానికంగా హన్మకొండ రోడ్ లోని వైన్ షాప్ లో వారం రోజులకు పైగా మాగిన నూనెలు కాల్చిందే కాల్చి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని,వైన్స్ షాప్ పక్కనే వారు బజ్జీలు, చేపలు, మిర్చీలు వేసి, గతంలో వాడి అదే నూనెలో వాటిని కాల్చుతున్నారని ఆరోపణలు ఉన్నాయి.తాగిన మత్తులో వాటిని కొనుగోలు చేస్తు అది తిన్న ప్రజలు రోగాల బారిన పడుతున్నారని పలువురు వాపోతున్నారు.

హుస్నాబాద్ ఎక్కువ శాతం హోటళ్లలో అన్ని నాసిరకమే,కానీ మార్కెట్లో



మాత్రం యథేచ్ఛగా కల్తీ అమ్మకాలు సాగిస్తున్నారు. ఇంత జరుగుతున్నా కల్తీ పదార్థాల తయారీపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ప్రజలు బయట హోటళ్లు,ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, టిఫిన్ సెంటర్లలో తినేందుకు మక్కువ చూపుతుండడంతో ఇదే అదునుగా కొందరు

వ్యాపారులు ఎవరికి ఏమైతే మాకేంటి…? అనే ధోరణితో కల్తీ వస్తువులను వాడుతున్నారు. ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, బిర్యానీ పాయింట్లు,తోపుడు బండ్లపై తినుబండారాలు, మిక్చర్ పాయింట్లు తదితర చోట్ల కల్తీ వస్తువులతో ఆహార పదార్థాలు

తయారు చేస్తూ ప్రజారోగ్యంతో చెలగాటం ఆడుతు

న్నారు. వీటిని అరికట్టాల్సిన ఫుడ్ సేఫ్టీ అధికారులు జాడ కానరావడం లేదు.తనిఖీలు నిర్వహించడం లేదు,కల్తీ ఆహారాలు విక్రయం జరగకుండా చూసుకోవాల్సిన అధికారులే ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు.అధికారులే పట్టించుకోకుండా ఉండటంతో పలురెస్టారెంట్లు, భోజన హోటళ్లు, టిఫిన్ సెంటర్లు నిబంధనలకు విరుద్ధంగా నడుస్తుంటే వీటిపై చర్యలు తీసుకోకపోవడంతో ఇష్టారితిన వ్యవహరిస్తున్నారు.కల్తీ ఆహార పదార్థాలు తయారు చేస్తూ ప్రజల ఆరోగ్యాలతో చెలగాట మాడుతున్న కల్తీదారులపై సంబంధిత అధికారులు ఇకనైనా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# సింగరేణిలో కాంగ్రెస్ హామీలు తుంగలోకి

## -మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు శ్రీరాంపూర్ ఓసీపీ వద్ద గేట్ మీటింగ్..



## శ్రీభక్త మార్కండేయ శివాలయం నూతన కమిటీ ఎన్నిక

అచ్చంపేట అక్టోబర్ 1 (విజన్ ఆంధ్ర) : అచ్చంపేట పట్టణంలోని గురువారం శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి కమ్యూనిటీ హాల్ లో 2026-28 సంవత్సరానికి సంబంధించి శ్రీ భక్త మార్కండేయ శివాలయ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. నూతన అధ్యక్షులుగా దాసు నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా చిలువేరు ధనరాజ్, కోశాధికారిగా కర్నాటి రాములు, ఉపాధ్యక్షులుగా పులిజాల అంజని కుమార్, గంజి జగదీశ్వర్, కార్యదర్శులుగా పాలాది పరమేశ్వర్, ఇమ్మడి రమేష్, సభ్యులుగా కుకుడాల సుధాకర్, కర్నాటి నవీన్, మాకం శేఖర్, రంగ మురళి, వనం రామకృష్ణ, గోశిక బాలకృష్ణ, చిక్క వెంకటస్వామి లను ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా ఎన్నికైన దాసు నాగరాజు మాట్లాడుతూ శ్రీ భక్త మార్కండేయ ఆలయ అభివృద్ధికి తోడ్పడుతానని పద్మశాలి సంఘం, మహిళ సంఘాలకు తమ పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. శ్రీ భక్త మార్కండేయ శివాలయ కమిటీ అధ్యక్షులుగా తనకు అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం, మహిళ సంఘం సభ్యులు నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.

## ఐఎన్‌టీయూసీ నుంచి టీబీజీకేఎస్‌లోకి కార్మికుల చేరిక

నస్పూర్(మంచిర్యాల), అక్టోబర్ 1(విజన్ ఆంధ్ర): కాంగ్రెస్ ప్రభుత్వం, యాజమాన్యం, ప్రస్తుత గుర్తింపు సంఘం కార్మికులకు ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించాయని మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు విమర్శించారు. శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ వద్ద నిర్వహించిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఐఎన్‌టీయూసీ నుంచి పలువురు కార్మికులు టీబీజీకేఎస్‌లో చేరగా, వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా దివాకర్ రావు మాట్లాడుతూ..

వైద్య పరీక్షలు, మెడికల్ బోర్డు వైఫల్యం: నెలకు 3 సార్లు మెడికల్ బోర్డులు పెడతామని చెప్పి, 17 నెలల్లో కేవలం 50 మందినే మాత్రమే ఇన్వాలిడేట్ చేశారని మండిపడ్డారు. మౌలిక వసతులు లేకుండా ఏటా 40 వేల మందికి పీఎంఈ పరీక్షలు నిర్వహించడం సరికాదని, అన్‌ఫిట్ అయిన వారికి ప్రత్యేక సెలవు లేదా సర్ఫేస్ జాబ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మిక వ్యతిరేక నిబంధనలు: డ్యూటీకి అవసరమైన రక్షణ పరికరాలు ఉచితంగా ఇవ్వాల్సింది పోయి ఒప్పందాలు చేసుకోవడం శోచనీయమన్నారు. మస్టర్ల తగ్గింపు పేరిట ఇంక్రిమెంట్ల కోత, డిస్మిస్ సర్క్యులర్లపై గుర్తింపు సంఘం మౌనం దాల్చడం దారుణమన్నారు.



గత సంక్షేమం గుర్తుచేస్తూ: గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో 13,000 కారుణ్య నియామకాలు, రూ. 25 లక్షల ప్యాకేజీ, కార్మికుల పిల్లలకు ఐఐటీ/ఐఐఎం పూర్తి ఫీజులు, రూ. 10 లక్షల వడ్డీలేని గృహ రుణం వంటి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశామని గుర్తుచేశారు. ఎన్నికల కోసం హైకోర్టుకు: ప్రస్తుత యూనియన్ కాలపరిమితి ముగుస్తున్నందున తక్షణమే గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని కోరుతూ హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు మిరియాల రాజిరెడ్డి, సెక్రెటరీ కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, ఏరియా ఉపాధ్యక్షులు బండి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ పట్టివేత

తెలకపల్లి, అక్టోబర్ 1 (విజన్ ఆంధ్ర) అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను పోలీసులు పట్టుకున్నారు ఎస్సై రమేష్ తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి గురువారం రామగిరి దుందుభి వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న టీఎస్ 31బిటి ఏ 5142 నంబర్ గల ట్రాక్టర్ ను పట్టుకొని కేసు నమోదు చేసి ఫైన్ విధించుటకు తెలకపల్లి తహసిల్దార్ కు పంపించడం జరిగిందని ఎస్సై రమేష్ తెలిపారు.



## గ్రామీణ వైద్యుల సమస్యలను పరిష్కరించాలి

### - తహసిల్దార్ కు వినతి

ముధోల్:01అక్టోబర్(విజన్ ఆంధ్ర) : దీర్ఘకాలీకంగా గ్రామీణ వైద్యులు ఎదుర్కొంటున్న సమస్యలపై మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శ్రీలతకు గురువారం ఆర్.ఎం.పి, పి.ఎం.పి వైద్యులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో అత్యవసర సమయాల్లో అందుబాటులో ఉంటూ ప్రథమ చికిత్సలను అందిస్తూ జీవనోపాధి కొనసాగిస్తున్నామన్నారు. వైద్య సేవలు అందుబాటులో లేని గ్రామాల్లో ప్రజలకు ప్రథమ చికిత్సను అందించి తమ వంతు బాధ్యతగా సేవలను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. గతంలో ప్రభుత్వం 2009లో ఇచ్చిన జీవో హామీ మేరకు జారీ చేసిన ప్రకారం అర్హులైన ఆర్ఎంపి, పి ఎం పి ల వైద్యులకు శిక్షణ అందించి గుర్తింపు కల్పించాలని వినతి పత్రంలో కోరారు. ఈ వినతి పత్రం అందజేసిన వారిలో ఆర్.ఎం.పి, పిఎంపీల



మండల అధ్యక్షులు జేబాజి నర్సిములు, ప్రధాన కార్యదర్శి భాస్కరోళ్ళ కృష్ణ తోపాట్ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డు లేక.. దళారీలకే కాసుల పంట

## -హామీలకే పరిమితమవుతున్న మార్కెట్ యార్డ్

ముధోల్:01అక్టోబర్:విజన్ ఆంధ్ర : నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లో మార్కెట్ యార్డు లేకపోవడంతో దళారులకు కాసుల పంట మూడు పువ్వులు ఆరు కాయలుగాకొనసాగుతుంది. సోయా పంట చేతికొచ్చిన సమయంలో దాన్ని నిల్వ చేసుకునే అవకాశం లేకపోవడం, సమీప మార్కెట్‌కు తీసుకెళ్లేందుకు రవాణా భారం కావడంతో రైతులు తప్పనిసరి పరిస్థితుల్లో దళారులను ఆశ్రయిస్తున్నారు. దీంతో రైతులు తమ పంటకు సరైన ధరను నిర్ణయించుకునే అవకాశం లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**హామీలకే పరిమితమవుతున్న మార్కెట్ యార్డ్**

ఆరుగాలం కష్టించిన రైతుల పంటను అమ్ముకునేందుకు మార్కెట్ యార్డ్ లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లో మార్కెట్ యార్డ్ కోసం గతంలో నాయకులు స్థలాన్ని గుర్తించారు. కానీ ఇప్పటి వరకు ఎలాంటి కార్యాచరణ జరగలేదని రైతులు పేర్కొంటు న్నారు.ఎన్నికలు వచ్చాయంటే మార్కెట్ యార్డ్ తోపాటు ఆయా సమస్యలపై నాయకులు హామీలు ఇచ్చి విస్మరిస్తున్నారు. హామీలకే పరిమితమై గత కొన్నేళ్లుగా



రైతులు ఆశగా ఎదురుచూస్తున్న మార్కెట్ యార్డ్ కలగానే మిగిలిపోవడంతో దళారి వ్యవస్థను ఆశ్రయిస్తున్నారు. మార్కెట్ యార్డ్ ఏర్పాటయితే రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర పొందుతారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**- దళారుల మాటే వేదం**

వ్యవసాయంలో ముధోల్ మండలం వాణిజ్య పంటలతోపాటు ఇతర పంటలను సాగు చేసేందుకు మంచి పేరు ఉంది. మార్కెట్ యార్డ్ లేకపోవడంతో దళారిల మాటే వేదంగా కొనసాగుతుంది. ఎలాంటి అనుమతులు లేకుండా భూసార కేంద్రాలు ఇష్ట రీతిలో దళారులు పంటలను కొనుగోలు చేస్తున్నారు. దళారి వ్యవస్థ కుమ్మక్కై ఒకే రేటుతో పంటను విక్రయించాల్సి వస్తుండటంతో రైతులకు గిట్టుబాటు ధర దక్కడం లేదని చెబుతున్నారు. పంటకు ధర నిర్ణయించే అధికారం రైతుకే ఉండేలా చర్యలు చేపట్టాలని, దళారులపై ఆధారపడాల్సిన పరిస్థితిని తక్షణమే తొలగించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి స్థానికంగా మార్కెట్ యార్డు ఏర్పాటు చేయడంతో పాటు, రైతుల నుంచి నేరుగా పంట కొనుగోలు చేసే వ్యవస్థను అందుబాటులోకి తీసుకురావాలని కోరుతున్నారు. పంటను తక్కువ ధరకు కొనుగోలు చేసే దళారులపై నిఘా పెట్టి, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఒక మనిషి ఒక మార్గం ఒక మహా సందేశం

## సత్యం అహింసను ఆయుధాలుగా మార్చి ప్రపంచానికి కొత్త పోరాట పంథాను చూపిన మహాత్ముడి జయంతి నేడు

**తరాల శివ చరణ్ నాయుడు**

హైదరాబాద్, అక్టోబర్ (02) విజన్ ఆంధ్ర : భారతదేశ చరిత్రలో ఒక మహనీయుడిని స్మరించుకునే రోజు మాత్రమే కాదు. సత్యం, అహింస, మానవత్వం వంటి విలువలను మరోసారి మననం చేసుకునే రోజు గాంధీ జయంతి. భారత స్వాతంత్ర్యోద్యమానికి ప్రజా ఉద్యమ రూపాన్ని ఇచ్చిన మహాత్మా గాంధీని ఈ సందర్భంగా దేశం ఘనంగా స్మరించుకుంటుంది, 1869 అక్టోబర్ 2న గుజరాత్‌లోని పోర్‌బందర్‌లో జన్మించిన మోహన్‌దాస్ కరంచంద్ గాంధీ తన జీవితాన్ని సత్యాన్వేషణకు అంకితం చేశారు. దక్షిణాఫ్రికాలో ఎదురైన వివక్ష ఆయనలోని పోరాట స్ఫూర్తికి పదును పెట్టగా. భారతదేశానికి తిరిగి వచ్చిన అనంతరం స్వాతంత్ర్యోద్యమంలో కీలక పాత్ర పోషించారు, గాంధీజీ పోరాట పంథాలోనే ఆయన ప్రత్యేకత ఉంది. చేతిలో ఆయుధం లేకుండానే సామ్రాజ్యవాద శక్తిని సవాలు చేయవచ్చని ప్రపంచానికి చూపించారు. సత్యాగ్రహం, అహింసా మార్గాల ద్వారా



ప్రజలను ఏకం చేసి, స్వాతంత్ర్యోద్యమాన్ని సామాన్యుడి ఉద్యమంగా మలిచారు, ఉప్పు సత్యాగ్రహం నుంచి సహాయ నిరాకరణ ఉద్యమం వరకు క్విట్ ఇండియా ఉద్యమం వరకు ఆయన సాగించిన పోరాటాలు భారత స్వాతంత్ర్య చరిత్రలో చెరగని ముద్ర వేశాయి, అయితే గాంధీజీ ఆలోచనలు కేవలం రాజకీయ స్వాతంత్ర్యానికే పరిమితం కాలేదు. పేదరికం, అంటరానితనం, సామాజిక అసమానతలు, మత విద్వేషం వంటి సమస్యలపైనా ఆయన నిరంతరం పోరాడారు. గ్రామ స్వరాజ్యం, స్వదేశీ, స్వచ్ఛత, సామాజిక సమానత్వానికి ప్రాధాన్యత ఇచ్చారు, సమాజంలోని చివరి వరుసలో నిలిచిన వ్యక్తి సంక్షేమమే నిజమైన అభివృద్ధికి కొలమానం అనే ఆలోచనను తన జీవితం ద్వారా ముందుకు తీసుకెళ్లారు.

నేటి సమాజానికి గాంధీ సందేశం:

కాలం మారింది, సాంకేతికత మారింది, జీవన విధానాలు మారాయి. కానీ మనిషి విలువలు మాత్రం మారకూడదు. ద్వేషం పెరుగుతున్న చోట ప్రేమ, హింస పెరుగుతున్న చోట అహింస, అసత్యం విస్తరిస్తున్న చోట సత్యం అవసరం మరింత పెరిగింది, అందుకే గాంధీ జయంతి ఒక ఆచారంగా మిగిలి పోకూడదు, గాంధీని విగ్రహాల్లో కాదు మన ఆలోచనల్లో, మన ప్రవర్తనలో, సమాజం పట్ల మన బాధ్యతలో వెతకాలి, గాంధీని స్మరించడం అంటే కేవలం ఆయన చిత్రపటానికి పూలమాల వేయడం కాదు, ఆయన నమ్మిన సత్యాన్ని మన జీవితంలో నిలబెట్టడం. అహింసను మాటల్లో కాదు, మన చేతల్లో చూపించడం. మానవత్వాన్ని ప్రసంగాల్లో కాదు, మన ఆచరణలో చాటడం, గాంధీ వెళ్లిపోయినా ఆయన చూపిన బాట ఇంకా మన ముందే ఉంది. ఆ బాటలో నడవాలా లేక కేవలం జయంతి రోజున మాత్రమే ఆయనను గుర్తు చేసుకోవాలా నిర్ణయం మనదే

# బూరుగుపల్లిలో సీసీ రోడ్డు పనుల ప్రారంభం

కోయిలకొండ, అక్టోబర్ 01 (విజన్ ఆంధ్ర) : మండలంలోని బూరుగుపల్లి గ్రామంలో గురువారం సీసీ రోడ్డు పనులను గ్రామ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామ సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా ఈ పనులను చేపట్టినట్లు తెలిపారు. త్వరలోనే గ్రామంలోని మిగతా వార్డుల్లో కూడా సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీ పనులను ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు.

??ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు రాజా రఘుపతి రెడ్డి, ఉప సర్పంచ్ వెంకటయ్య, గ్రామ పెద్దలు సుధాకర్ రెడ్డి, రామకృష్ణ గౌడ్, ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.



# బాలుడిపై దాడి.. అడ్డొచ్చిన తండ్రికి గాయాలు!

- **ట్యూషన్ నుంచి వస్తుండగా 16 ఏళ్ల బాలుడిని అడ్డుకుని కొట్టారని ఫిర్యాదు**
- **నిందితుడిని పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్తుండగా ఆటోను అడ్డగించి బెదిరింపులు**
- **కడియంతో తలపై కొట్టడంతో రక్తస్రావం.. ఆస్పత్రిలో చికిత్స అనంతరం పోలీసులను ఆశ్రయించిన తండ్రి**

కుత్బుల్లాపూర్, అక్టోబరు 1 (విజన్ ఆంధ్ర): ట్యూషన్ ముగించుకుని ఇంటికి తిరిగి వస్తున్న 16 ఏళ్ల బాలుడిని ఇద్దరు యువకులు అడ్డుకుని కొట్టారని ఫిర్యాదు అందింది. ఈ విషయంపై ప్రశ్నించేందుకు వెళ్లిన బాలుడి తండ్రిపైనా దాడి చేసి, చంపేస్తామని బెదిరించారని ఆరోపిస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. గాజులరామారం పరిధిలోని ఖాజా పాన్ షాప్ సమీపంలో ఈ ఘటన జరిగినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సంజయ్‌గాంధీనగర్‌కు చెందిన జారుపాటి యాదగిరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుమారుడు జారుపాటి సిద్దు (16), కుమార్తె జారుపాటి పల్లవి (14) సదన హైస్కూల్‌లో చదువుతున్నారు. సెప్టెంబరు 30న రాత్రి సుమారు 9 గంటల సమయంలో ట్యూషన్ ముగించుకుని ఇంటికి వస్తుండగా.. సదన పాఠశాల సమీపంలో ఇద్దరు వ్యక్తులు తన కుమారుడిని అడ్డుకుని దుర్భాషలాడుతూ కొట్టారని సిద్దు, పల్లవి ఇంటికి వచ్చి తల్లిదండ్రులకు తెలిపినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో యాదగిరి తన భార్య లత, బావ వెంకటేష్, కుమారుడు సిద్దుతో కలిసి ఆటోలో సంఘటనా స్థలానికి వెళ్లినట్లు తెలిపారు. అక్కడ కొందరు యువకులు ఉండగా.. తన కుమారుడిపై దాడి చేసిన వ్యక్తిని సిద్దు గుర్తించాడని, అతని పేరు సత్పాల్ సింగ్‌గా తెలిసిందని పేర్కొన్నారు. అతడిని పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లేందుకు ఆటోలో ఎక్కించుకుని బయలుదేరిన సమయంలో అక్కడే ఉన్న సందీప్ సింగ్ తన తల్లిదండ్రులకు ఫోన్ చేసినట్లు ఫిర్యాదులో ఆరోపించారు. ఆ తర్వాత గాజులరామారం ఖాజా పాన్ షాప్ సమీపంలో కొందరు వ్యక్తులు ఆటోను అడ్డుకున్నారని యాదగిరి పేర్కొన్నారు. సత్పాల్ సింగ్, సందీప్ సింగ్‌తో పాటు మరికొందరు తనపై దాడి చేసి చంపేస్తామని బెదిరించారని ఆరోపించారు. సత్పాల్ సింగ్ చేతికి ఉన్న కడియంతో తన తలపై కొట్టడంతో రక్తస్రావమైన గాయమైందని ఫిర్యాదులో పేర్కొన్నారు. గాయపడిన యాదగిరి వెంటనే శాపూర్‌నగర్‌లోని రామరాజా ఆస్పత్రికి వెళ్లి చికిత్స పొందిన అనంతరం పోలీసులను ఆశ్రయించారు. ఘటనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులో చేసిన ఆరోపణలపై పోలీసులు దర్యాప్తు చేపట్టి.. ఘటనకు సంబంధించిన వాస్తవాలు, దాడికి గల కారణాలు, సంబంధిత వ్యక్తుల పాత్రను నిర్ధారించాల్సి ఉంది.

# నాణ్యతా ప్రమాణాలు లేని ఘట్కేసర్ శ్రీ వందన హోటల్

- **హైవే హోటల్స్ హై టెన్షన్ ఆహారం - కంచంలో కల్తీ ఆహారం విషం**
- **సుశీశుభ్రం లేని వంట గదులు - పట్టించుకోని ఫుడ్ సేఫ్టీ అధికారులు**
- **శ్రీ వందన హోటల్ పై ఎన్నిసార్లు కంప్లైంట్స్ వచ్చినా స్పందించని అధికారులు**
- **ప్రజల ఆరోగ్యాన్ని కార్పొరేట్ లాభాలకు తాకట్టు పెడుతున్న ప్రభుత్వం**
- **కల్తీకి కాదేది అనర్హం - క్లాసులతో నోరు ముంచుతున్న హోటల్ యాజమాన్యాలు.**





మహబూబాబాద్ బ్యూరోఅక్టోబర్ 1(విజన్ ఆంధ్ర) : ఘట్కేసర్ లోని శ్రీవందన హోటల్లో 27వ తారీకు ఆదివారం నాడు ఫ్యామిలీ పన్నీర్ బిర్యానీ ఆర్డర్ చేసి తినుచుండగా అందులో బొద్దింక దర్శనం ఇచ్చింది ఇంతలో ఆ కుటుంబంలో ఒకరికి వాంతులు కాగా హోటల్ యాజమాన్యంతో మాట్లాడి ఫుడ్ పాయిజన్ అయినట్టుంది అని అనగా పట్టించుకోని యాజమాన్యం చిన్న బిర్యానికి పైసలు అవసరం లేదు మీరు వెళ్ళండి అని దబాయించి చెప్పడం జరిగింది ఆ ఫ్యామిలీ బిర్యాని డబ్బులు తీసుకొని రేపు మాకు ఎలాంటి ఆరోగ్య సంబంధ మైనవి జరిగిన మీదే బాధ్యత అని రాసి ఇవ్వమని కోరగా నిరాకరించారు ఇంతలో మీడియా బృందం అక్కడికి రాగా మీకు ట్రీట్మెంట్ ఇప్పిస్తానని హాస్పిటల్ కి తీసుకువెళ్లి ఓపి తీసుకొని అక్కడినుండి హోటల్ యాజమాన్యం గూటిచప్పుడు కాకుండా వెళ్లారు ఏమి పాలు పోనీ ఆ కుటుంబం 1200 కి కాల్ చేసి కంప్లైంట్ ఇవ్వగా హైవే పై ఫీలింగ్ వారు వచ్చి మీరు వెంటనే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయమని తెలుపగా ఫిర్యాదు చేశారు ఫిర్యాదు నెంబర్ మీఖ+=/+ఖూ=బి=జఎఖణ/280926/01215. కంప్లైంట్ ఇచ్చిన రోజు రాత్రి పోలీస్ స్టేషన్ గోడ బయట హోటల్ యాజమాన్యం కంప్లీట్ నువ్వు విత్ డ్రా చేసుకోండి అందుకు ఏమైనా ప్రతిఫలం మీకు ఇస్తాను అని అన్నారు కానీ ఆ కుటుంబం మేము కంప్లైంట్ వాపస్ తీసుకోము మాకు జరిగినట్టు వేరే వారి కూడా ఇలా జరుగుతాది కాబట్టి మీ హోటల్ బంద్ చేయడమే కరెక్ట్ అని వెళ్లారు కానీ ఓటర్ యాజమాన్యం ఏదేచ్ఛగా హోటల్ నడపడంతో నివ్వరపోయిన ఆ కుటుంబం అక్కడ స్థానిక ఎస్సై గారికి కాల్ చేయగా మేము మున్సిపాలిటీకి ఫార్వర్డ్ చేశాము వారు ఫైన్ వేశారు ప్లస్ హోటల్ వేశారు హోటల్ మూపించారు అని తెలిపారు ఇంతలో ఫుడ్ సేఫ్టీ అధికారిని కి కాల్ చేసి అడగగా మేము ఆ హోటల్ ను నెక్స్ట్ డే తనిఖీ చేసాము అన్ని బాగానే ఉన్నాయి అని తెలిపారు అన్ని బాగా ఉన్నా ఆ హోటల్కు మున్సిపాలిటీ వారు పెనాల్టీ వేయడం బంద్ చేయడం మరియు తెరవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి ఇందులో లోపం బిర్యాని తిని అవస్థలు పడ్డ ఫ్యామిలీ దా ఫుడ్ సేఫ్టీ అధికారులు దా మున్సిపాలిటీ సిబ్బంది రా మరి ఎవరైనా ఇతర అధికారులదా వివరాలు తెలియాలి ఏది ఎలా ఉన్నా అందులో బిర్యాని తిని వాంతులతో విరోచనాలతో బాధపడుతున్న ఆ కుటుంబానికి దిక్కెవరు ఎవరికి ఫిర్యాదు కావాలో తెలియక అయోమయంలో ఆ కుటుంబం ఉంది

## వృద్ధుల అనుభవాలు సమాజానికి మార్గదర్శకం: కలెక్టర్ ఖుష్బూ గుప్తా

మహబూబ్‌నగర్ : వృద్ధుల అనుభవాలు, సహనం, విలువలు సమాజానికి ఎంతో ఉపయోగకరమని, వారి సమస్యలను అధికారులు ప్రత్యేక శ్రద్ధతో త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అన్నారు. అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం కలెక్టర్ కార్యాలయం సమావేశం మందిరంలో నిర్వహించిన సీనియర్ సిటిజన్స్ డే కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ కుటుంబంలో, సమాజంలో వృద్ధులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. యువతకు వృద్ధులు అందించే సూచనలు, విలువలు, జీవన అనుభవాలు ఎంతో విలువైనవని పేర్కొన్నారు. గ్రామాల్లో సమస్యలను పెద్దలతో చర్చించి పరిష్కరించుకునే సంప్రదాయం ఇప్పటికీ ఉపయోగకరంగా ఉందని, వారి అనుభవాలను పరిపాలనలోనూ వినియోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

ప్రజావాణికి వచ్చే వృద్ధులకు అధికారులు ప్రత్యేక శ్రద్ధతో సేవలు అందించాలని సూచించారు. దూర ప్రాంతాల నుంచి ప్రయాణించి కార్యాలయాలకు వచ్చే వృద్ధుల సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని, అవసరం లేకుండా వారు పదేపదే కార్యాలయాలకు రావాల్సిన పరిస్థితి కల్పించకూడదని ఆదేశించారు. వృద్ధాప్య పెన్షన్లు, సీనియర్ సిటిజన్స్ చట్టం తదితర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆస్తులు, వారసత్వ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. వృద్ధులు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ ప్రతిరోజూ నడక, తగిన వ్యాయామం చేయడంతో పాటు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలని, కనీసం ఆరు నెలలకు ఒకసారి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. సీనియర్ సిటిజన్స్ కమిటీ సమావేశాల్లో ప్రస్తావించిన సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ వృద్ధులకు అందుబాటులో ఉంటుందని చెప్పారు. సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ అండర్ ట్రైనీ సాయి శివాని, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ (డి.ఎల్.ఎస్.ఎ) కార్యదర్శి ఇందిరా, జెడ్. పి.సి.ఈ.ఓ ఇంచార్జ్ డి. పి.ఓ వెంకట రెడ్డి, డి.ఆర్.డి.ఓ నర్సింహులు, డి. ఎం. హెచ్.ఓ డా. ఎ.శ్రీనివాసులు, జిల్లా సంక్షేమ అధికారి జరీనా బేగం, సీనియర్ సిటిజన్స్ ఫోరం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## సర్-2026 నోటీసుల పరిష్కారంలో మార్గదర్శకాలు పాటించాలి



మహబూబ్‌నగర్ : సర్-2026 ప్రక్రియలో నోటీసుల పరిష్కారానికి సంబంధించి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి గురువారం రాష్ట్రంలోని జిల్లా ఎన్నికల అధికారులు, ఇ.ఆర్.ఓ., ఎ.ఇ.ఆర్.ఓలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మహబూబ్‌నగర్ కలెక్టరేట్ నుంచి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్,ఆర్.డి.ఓ నవీన్ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

సర్ ప్రక్రియలో నోటీసులు జారీ అయిన ఖఅఖిజుజూవాఒ లేదా తేడాలు ఉన్న ఓటర్లు ఇ.ఆర్.ఓ., ఎ.ఇ.ఆర్. కార్యాలయాలకు హియరింగ్‌కు రావాల్సిన అవసరం లేదని, బిఎల్‌ఓలు సంబంధిత ఓటర్ల ఇళ్లకు వెళ్లి అవసరమైన పత్రాలను సేకరించి ఇసిఐ నెట్‌లో అప్‌లోడ్ చేస్తారని తెలిపారు. అనంతరం ఇ.ఆర్.ఓ. నిబంధనల మేరకు నిర్ణయం తీసుకుంటారని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే ఇ.ఆర్.ఓ నిర్ణయం మేరకు ఆన్‌లైన్‌లో హియరింగ్ నిర్వహించవచ్చని సూచించారు. అవసరమైతే కుటుంబంలోని ఏ వయోజన సభ్యుడైనా ఓటరు తరఫున హియరింగ్‌కు హాజరయ్యే అవకాశం కల్పించాలని తెలిపారు.

పేదలు, వలస కూలీలు, నిరాశ్రయులు, నైట్ షెల్టర్లలో నివసిస్తున్న వారి కోసం అవసరాన్ని బట్టి హెల్ప్ డెస్కులు, ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి సర్ ప్రక్రియలో వారికి సహకారం అందించాలని సూచించారు. అలాగే సర్‌కు సంబంధించి ఫామ్-6కు జత చేసిన Declaratioఅను గౌరవ సుప్రీంకోర్టు సమర్థించిన విషయాన్ని అధికారులు దృష్టిలో ఉంచుకోవాలని తెలిపారు. సర్ కాకుండా సాధారణ ఓటర్ల నమోదు ప్రక్రియలో 1960 నాటి ఓటర్ల నమోదు నిబంధనల ప్రకారం వర్తించే ఫారాలను వినియోగించాలని సూచించారు.

సర్-2026 ప్రక్రియలో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, నోటీసుల పరిష్కార ప్రక్రియను సులభతరం చేస్తూ, అవసరమైన సహాయాన్ని అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని వీడియో కాన్ఫరెన్స్‌లో సూచించారు.

## వీబీజీ రామ్-జీ కింద గ్రామసభల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి:

### - అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్



మహబూబ్‌నగర్ : వీబీజీ రామ్-జీ కింద శుక్రవారం నుంచి నిర్వహించనున్న గ్రామసభల ఏర్పాట్లు, పురోగతిపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ గురువారం కలెక్టర్ కార్యాలయం తన ఛాంబర్ నుండి సంబంధిత అధికారులతో వెబెక్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారులు, ఎం.పి.డి.ఓ లు, ఎం.పి ఓ లు, ఎ.పి.ఓ లతో నిర్వహించిన ఈ సమావేశంలో సమావేశంలో గ్రామసభల నిర్వహణకు చేపట్టాల్సిన ఏర్పాట్లు, అధికారుల సమన్వయం, కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించే అంశాలపై సమీక్షించారు.

గ్రామసభలను సజావుగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సంబంధిత అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ గ్రామసభల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామసభల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను మండల స్థాయిలో పర్యవేక్షిస్తూ, నిర్దేశిత కార్యక్రమం ప్రకారం సమావేశాలను విజయవంతంగా నిర్వహించాలని ఆయన అధికారులకు సూచించారు. సమావేశంలో డి.ఆర్.డి.ఓ నర్సింహులు, గృహ నిర్మాణ శాఖ పి.డి ఉపేందర్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వృద్ధురాలి పరిస్థితిపై అదనపు కలెక్టర్ పరిశీలన

మహబూబ్‌నగర్: బండమీదిపల్లిలో 63 ఏళ్ల కురువ అనంతమ్మ చెట్టు కింద, ఆరుబయట జీవనం సాగిస్తున్నారంటూ సోషల్ మీడియాలో వచ్చిన వార్తలపై అదనపు కలెక్టర్ (ఎల్‌బీ) స్పందించారు. వృద్ధురాలి పరిస్థితిని స్వయంగా పరిశీలించేందుకు బండమీదిపల్లికి వెళ్లిన ఆయన, అనంతమ్మను కలిసి ఆమె ఆరోగ్య పరిస్థితి, ఆర్థిక పరిస్థితి, కుటుంబ సభ్యుల వివరాలు, భూమి, ఆస్తులకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.

వృద్ధాప్యంతో పాటు అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్న అనంతమ్మకు ప్రస్తుతం ఎలాంటి వైద్య సహాయం అందుతోంది, ఆమెను ఎవరు సంరక్షిస్తున్నారు, రోజువారీ అవసరాలు ఎలా తీరుతున్నాయనే అంశాలపై అదనపు కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. వృద్ధురాలికి అవసరమైన వైద్యం, సంరక్షణ, ఇతర ప్రభుత్వ సహాయం అందేలా తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

**కుటుంబ సభ్యులు బాధ్యత తీసుకోవాలి**

అనంతమ్మను కుటుంబ సభ్యులు బాధ్యతగా చూసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ మేరకు కుటుంబ సభ్యుల నుంచి నోటరీ చేయించిన హామీ పత్రం తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వృద్ధురాలికి అవసరమైన ఆహారం, వైద్యం, భద్రత, రోజువారీ సంరక్షణ వంటి అంశాల్లో కుటుంబ సభ్యులు తగిన బాధ్యత వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

కుటుంబ సభ్యులు హామీ ఇచ్చిన మేరకు వృద్ధురాలిని సంరక్షించకుండా నిర్లక్ష్యం చేస్తే, వర్తించే నిబంధనలు, చట్టపరమైన ప్రక్రియలకు అనుగుణంగా ఆమె భూమి, ఆస్తులకు సంబంధించి తదుపరి చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ సూచించారు. అవసరమైన సందర్భంలో వృద్ధురాలి సంరక్షణ కోసం ట్రస్ట్ లేదా తగిన సంస్థ ద్వారా కేర్‌టేకర్లను ఏర్పాటు చేసి, ఆమెకు అవసరమైన నిర్వహణ, వైద్య సహాయం అందించే అవకాశాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు.

### అనంతమ్మ ఆరోగ్య, ఆర్థిక పరిస్థితులపై ఆరా

### కుటుంబ సభ్యులు బాధ్యత తీసుకునేలా నోటరీ హామీ పత్రం పొందాలని ఆదేశం

### సురక్షిత ఆశ్రయం, వైద్యం, సంక్షేమ సహాయం



**సురక్షిత ఆశ్రయం కల్పించాలి**

అనంతమ్మ ఇకపై చెట్టు కింద లేదా ఆరుబయట జీవించాల్సిన పరిస్థితి లేకుండా సురక్షితమైన ఆశ్రయం కల్పించే అంశాన్ని పరిశీలించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఆమె ఆరోగ్య పరిస్థితికి అనుగుణంగా వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన చికిత్స అందించడంతో పాటు, ప్రభుత్వ ఆసుపత్రి లేదా సంబంధిత ఆరోగ్య సదుపాయాల ద్వారా నిరంతర వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

అలాగే అనంతమ్మకు అర్హత ఉన్న వృద్ధాప్య పింఛన్, రేషన్, ఆరోగ్య సేవలు, ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అనే విషయాన్ని పరిశీలించి, అర్హత మేరకు అవసరమైన పథకాలను అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆమెకు అవసరమైన ఆర్థిక, సామాజిక సహాయం అందేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

**జిల్లా కలెక్టర్‌కు నివేదిక సమర్పించాలని ఆదేశం**

వృద్ధురాలి కుటుంబ పరిస్థితి, ఆరోగ్య స్థితి, ఆస్తులు, భూమి వివరాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అర్హత, కుటుంబ సభ్యుల నుంచి తీసుకున్న హామీ తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించి వివరమైన నివేదికను జిల్లా కలెక్టర్‌కు సమర్పించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

సోషల్ మీడియాలో వచ్చిన వార్తను పరిగణనలోకి తీసుకుని వృద్ధురాలి పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించి, ఆమెకు అవసరమైన సహాయం అందేలా అధికారులను ఆదేశించడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. వృద్ధురాలికి నిరంతర సంరక్షణ, వైద్యం, సురక్షిత జీవనానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## అహింసనే ఆయుధంగా మలచి స్వాతంత్ర్య పోరాటానికి నాయకత్వం వహించిన మహాత్మా గాంధీజీ

### ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి



అహింసనే ఆయుధంగా మలచి స్వాతంత్ర్య పోరాటానికి నాయకత్వం వహించిన మహాత్మా గాంధీజీ మానవాళికి సత్యం, శాంతి, మానవత్వం నేర్పిన మహనీయుడని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అన్నారు. గాంధీ మహాత్ముడి జయంతి సందర్భంగా ఆయన చేసిన సేవలను సీఎం స్మరించుకున్నారు. సత్యం, అహింస, స్వావలంబన, గ్రామ స్వరాజ్యం, సామాజిక సమానత్వం గాంధీజీ ఆశయాలకు పునాదులని చెప్పారు. తెలంగాణలో ప్రజా పాలనకు ఆయన ఆశయాలే కీలకమని వివరించారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస మార్గంలో శాంతి, సామాజిక న్యాయం, సమానత్వం, అభివృద్ధి దిశగా తెలంగాణను ముందుకు తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. గాంధీజీ ఆశయాలను ఆచరించడమే ఆయనకు మనం అందించే నిజమైన నివాళి అని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు.

# పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత

## - కొండూరు పీఎం శ్రీ పాఠశాలలో ఘనంగా 'మాక్ పార్లమెంట్

కొల్లాపూర్ /?పెంట్లవెల్లి అక్టోబర్ 1:(విజన్ ఆంధ్ర) : నాగర్ కర్నూల్ జిల్లా పెంట్లవెల్లి మండలం, కొండూరు గ్రామంలో ఉన్న పీఎంశ్రీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కొండూరులో పర్యావరణ పరిరక్షణ అనే అంశంపై "మాక్ పార్లమెంట్"తో పాటు క్విజ్ , స్పెల్ బీ పోటీలను గురువారం ఘనంగా నిర్వహించారు.

విద్యార్థులకు పర్యావరణంపై అవగాహన కల్పించేందుకు నిర్వహించిన ఈ మాక్ పార్లమెంట్ కార్యక్రమంలో విద్యార్థులు ప్రజాప్రతినిధుల పాత్రల్లో ఒదిగిపోయి పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ నివారణ, మొక్కలు నాటడం వంటి ప్రధాన అంశాలపై చురుగ్గా చర్చించారు. అనంతరం నిర్వహించిన క్విజ్, స్పెల్ బీ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు.

?ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక సర్పంచ్ కేతురి ధర్మతేజ మరియు ఏపీపీసీ ఛైర్మన్ విచ్చేసి మాట్లాడారు. చిన్నతనం నుంచే పిల్లలకు పర్యావరణంపై అవగాహన కల్పించడం, నాయకత్వ లక్షణాలు పెంపొందించడంలో పాఠశాల యాజమాన్యం చూపుతున్న చొరవను వారు ప్రత్యేకంగా అభినందించారు. ?పాఠశాల ప్రధానోపాధ్యాయులు



పి. నాగరాజు మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికితీసేందుకు, సామాజిక అంశాలపై అవగాహన పెంచేందుకే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.?ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణమూర్తి, ఇతర ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌ను సస్పెండ్ చేయాలి: సిపిఐ జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్ రెడ్డి

ఆదిలాబాద్, అక్టోబర్ 01 (విజన్ ఆంధ్ర): దేశవ్యాప్తంగా ఈవీఎంల ద్వారా ఓట్ల చోరీ జరుగుతోందని, ప్రతిపక్షాల ఓట్లను తమ ఖాతాలో వేసుకుంటున్నారని సిపిఐ జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్ రెడ్డి తీవ్రంగా ఆరోపించారు. ఈ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌ను తక్షణమే సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈవీఎంలను రద్దు చేసి బ్యాలెట్ విధానాన్ని పునరుద్ధరించాలని, గతంలో పనిచేసిన ఎన్.టి. శేషన్ లాంటి నిష్పక్షపాత కమిషనర్‌ను నియమించాలని కోరారు. బీజేపీకి వత్తాసు పలుకుతున్న తీరును మార్చుకోకపోతే దేశవ్యాప్తంగా ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు షేక్ పాషా, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు కడప సురేష్, తాజ్, తారాబాయి, వర్ష, మనోజ్ మేస్త్రి తదితరులు పాల్గొన్నారు.

## సాయి తేజ ర్యాగింగ్ మృతి కేసులో తెలంగాణ ఉన్నత విద్యాశాఖ ముఖ్య కార్యదర్శికి ఎన్‌హెచ్ఆర్సీ షరతులతో కూడిన సమన్లు

హైదరాబాద్‌లోని సిద్ధార్థ ఇంజినీరింగ్ కాలేజీకి చెందిన బీటెక్ విద్యార్థి సాయి తేజ ర్యాగింగ్, వేధింపుల అనంతరం మృతి చెందిన ఘటనపై జాతీయ మానవ హక్కుల కమిషన్ (చీ=జ) కీలక చర్యలు చేపట్టింది. ఈ ఘటనపై సభావట్ కళ్యాణ్ న్యాయ శాస్త్ర విద్యార్థి ఢిల్లీ విశ్వవిద్యాలయం, ఎన్‌హెచ్ఆర్సీకి ఫిర్యాదు చేశారు. సాయి తేజను సీనియర్ విద్యార్థులు తీవ్రంగా ర్యాగింగ్, వేధింపులకు గురిచేశారని, ఆయన ప్రైవేట్ హాస్టల్‌లో ఉండేవారని ఫిర్యాదులో పేర్కొన్నారు. మృతి చెందే ముందు తనకు ఎదురైన పరిస్థితులను వివరిస్తూ సాయి తేజ సెల్ఫీ వీడియో రికార్డు చేసినట్లు కూడా ఫిర్యాదులో పేర్కొన్నారు. కాలేజీ యాజమాన్యం యాంటీ-ర్యాగింగ్ నిబంధనలు, యూజీసీ మార్గదర్శకాలను సమర్థవంతంగా అమలు చేయడంలో విఫలమైందని, దీనివల్ల విద్యార్థుల జీవించే హక్కు, గౌరవంతో జీవించే హక్కు, విద్యా హక్కులకు భంగం కలిగిందని ఫిర్యాదుదారు ఆరోపించారు. ఈ అంశంపై గతంలోనే తెలంగాణ ఉన్నత విద్యాశాఖ ముఖ్య కార్యదర్శికి ఫిర్యాదు ప్రతిని పంపి, అవసరమైన చర్యలు తీసుకుని యాక్షన్ టేకెన్ రిపోర్ట్ (ూ=) సమర్పించాలని ఎన్‌హెచ్ఆర్సీ ఆదేశించింది. అయితే, నాలుగు నెలలకు పైగా గడిచినా సంబంధిత అధికారుల నుంచి ఎటువంటి స్పందన లేదా చర్యలు లేకపోవడాన్ని కమిషన్ గమనించింది. ఈ నేపథ్యంలో ప్రొటెక్షన్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ యాక్ట్, 1993లోని సెక్షన్ 13ను వినియోగించిన ఎన్‌హెచ్ఆర్సీ, తెలంగాణ ఉన్నత విద్యాశాఖ ముఖ్య కార్యదర్శికి షరతులతో కూడిన సమన్లు (జశీఅఎఅశీఖ్రీ ూబఎశీఅం) జారీ చేయాలని ఆదేశించింది.

కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు తెలిసిన ముఖ్య కార్యదర్శి 2026 అక్టోబర్ 28న మధ్యాహ్నం 2 గంటలకు న్యూఢిల్లీలోని మానవ్ అధికార్ భవన్‌లో కమిషన్ ముందు హాజరై, అవసరమైన నివేదికలను సమర్పించాలని ఆదేశించింది. ఈ ఉత్తర్వుల ప్రతిని తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి కూడా సమాచారం మరియు అవసరమైన చర్యల కోసం పంపింది. ఈ కేసు చీ=జ ఋంవ చీశీ. 69/36/2/2026గా నమోదైంది. సాయి తేజ ఘటనలో వాస్తవ పరిస్థితులను సమగ్రంగా పరిశీలించి, బాధ్యత ఉన్నవారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు, విద్యాసంస్థల్లో యాంటీ-ర్యాగింగ్ నిబంధనలను సమర్థవంతంగా అమలు చేసి విద్యార్థుల భద్రతను నిర్ధారించాలని ఫిర్యాదుదారు కోరుతున్నారు.

# బాలుడిపై దాడి.. అడ్డొచ్చిన తండ్రికి గాయాలు!

- ట్యూషన్ నుంచి వస్తుండగా 16 ఏళ్ల బాలుడిని అడ్డుకుని కొట్టారని ఫిర్యాదు
- నిందితుడిని పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్తుండగా ఆటోను అడ్డగించి బెదిరింపులు
- కడియంతో తలపై కొట్టడంతో రక్తస్రావం.. ఆస్పత్రిలో చికిత్స అనంతరం పోలీసులను ఆశ్రయించిన తండ్రి

కుత్బుల్లాపూర్, అక్టోబరు 1 (విజన్ ఆంధ్ర): ట్యూషన్ ముగించుకుని ఇంటికి తిరిగి వస్తున్న 16 ఏళ్ల బాలుడిని ఇద్దరు యువకులు అడ్డుకుని కొట్టారని ఫిర్యాదు అందింది. ఈ విషయంపై ప్రశ్నించేందుకు వెళ్లిన బాలుడి తండ్రిపైనా దాడి చేసి, చంపేస్తామని బెదిరించారని ఆరోపిస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. గాజులరామారం పరిధిలోని ఖాజా పాన్ షాప్ సమీపంలో ఈ ఘటన జరిగినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సంజయ్‌గాంధీనగర్‌కు చెందిన జారుపాటి యాదగిరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుమారుడు జారుపాటి సిద్ధు (16), కుమార్తె జారుపాటి పల్లవి (14) సదన హైస్కూల్‌లో చదువుతున్నారు. సెప్టెంబరు 30న రాత్రి సుమారు 9 గంటల సమయంలో ట్యూషన్ ముగించుకుని ఇంటికి వస్తుండగా.. సదన పాఠశాల సమీపంలో ఇద్దరు వ్యక్తులు తన కుమారుడిని అడ్డుకుని దుర్భాషలాడుతూ కొట్టారని సిద్ధు, పల్లవి ఇంటికి వచ్చి తల్లిదండ్రులకు తెలిపినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో యాదగిరి తన భార్య లత, బావ వెంకటేష్, కుమారుడు సిద్ధుతో కలిసి ఆటోలో సంఘటనా స్థలానికి వెళ్లినట్లు తెలిపారు. అక్కడ కొందరు యువకులు ఉండగా..

బాలుడిపై తాలుడిపై దాడి.. అడ్డొచ్చిన తండ్రికి గాయాలు!




తన కుమారుడిపై దాడి చేసిన వ్యక్తిని సిద్ధు గుర్తించాడని, అతని పేరు సత్పాల్ సింగ్‌గా తెలిసిందని పేర్కొన్నారు. అతడిని పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లేందుకు ఆటోలో ఎక్కించుకుని బయలుదేరిన సమయంలో అక్కడే ఉన్న సందీప్ సింగ్ తన తల్లిదండ్రులకు ఫోన్ చేసినట్లు ఫిర్యాదులో ఆరోపించారు. ఆ తర్వాత గాజులరామారం ఖాజా పాన్ షాప్ సమీపంలో కొందరు వ్యక్తులు ఆటోను అడ్డుకున్నారని యాదగిరి పేర్కొన్నారు. సత్పాల్ సింగ్, సందీప్ సింగ్‌తో పాటు మరికొందరు తనపై దాడి చేసి చంపేస్తామని బెదిరించారని ఆరోపించారు. సత్పాల్ సింగ్ చేతికి ఉన్న కడియంతో తన తలపై కొట్టడంతో రక్తస్రావమైన గాయమైందని ఫిర్యాదులో పేర్కొన్నారు. గాయపడిన యాదగిరి వెంటనే శాపూర్‌నగర్‌లోని రామరాజా ఆస్పత్రికి వెళ్లి చికిత్స పొందిన అనంతరం పోలీసులను ఆశ్రయించారు. ఘటనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులో చేసిన ఆరోపణలపై పోలీసులు దర్యాప్తు చేపట్టి.. ఘటనకు సంబంధించిన వాస్తవాలు, దాడికి గల కారణాలు, సంబంధిత వ్యక్తుల పాత్రను నిర్ధారించాల్సి ఉంది.



## బొగ్గు ఉత్పత్తిలో మందమర్రి అగ్రగామి

**-జిఎం రాధాకృష్ణ**

మందమర్రి, అక్టోబర్ 1 (విజన్ ఆంధ్ర) : సెప్టెంబర్ నెల బొగ్గు ఉత్పత్తిలో మందమర్రి ఏరియా వంద శాతం పూర్తి చేసి అగ్రగామిక నిలిచిందని ఏరియా జనరల్ మేనేజర్ రాధాకృష్ణ అన్నారు. గురువారం స్థానిక జిఎం కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సెప్టెంబర్ నెలలో సాధించిన ఉత్పత్తి,ఉత్పాదకత వివరాలను వెల్లడించారు. 130 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించగా,105 శాతం ఓవర్ బర్డెన్ తొలగింపు లక్ష్యాన్ని పూర్తి చేసినట్లు చెప్పారు. ఉద్యోగుల గైర్హాజర్ కారణంగా ఉత్పత్తికి కొంత విఘాతం కలుగుతుందని అందుకు సంబంధించి యూనియన్ నాయకులతో కలిసి ముందుకు వెళ్తామని పేర్కొన్నారు. అనంతరం అండర్ గ్రౌండ్,ఓసిలలో జరిగే బ్లాస్టింగ్ విధానాన్ని పవర్ ప్రజెంటేషన్ టీవీ ద్వారా క్లుప్తంగా వివరించారు. అతి త్వరలోనే రామకృష్ణాపూర్ మెగా ఓసిపి ప్రారంభించబోతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఉన్నత అధికారులు,ఉద్యోగులు పాల్గొన్నారు.

## భగీరథ నీటి సరఫరాలో అంతరాయం

మందమర్రి, అక్టోబర్ 1 (విజన్ ఆంధ్ర) : స్థానిక క్యాతన్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని విఠల్ నగర్ చౌరస్తా నుంచి రైల్వే ప్లై ఓవర్ బ్రిడ్జి వరకు రహదారి వెడల్పు పనులు జరుగుతున్న నేపథ్యంలో ఐదు రోజుల పాటు భగీరథ నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని మున్సిపల్ కమిషనర్ మురళి కృష్ణ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విఠల్ నగర్ పరిసర ప్రాంత ప్రజలకు మున్సిపల్ వాటర్ ట్యాంకర్ల సహాయంతో మంచి నీటిని సరఫరా చేయనున్నట్లు తెలిపారు. భగీరథ పైప్ లైన్ పనులు పూర్తయ్యాక యథావిధిగా నీటిని అందిస్తామన్నారు.

## సౌర విద్యుత్ వినియోగంపై విస్తృత అవగాహన కల్పించాలి

బెల్లంపల్లి అక్టోబర్ 1 విజన్ ఆంధ్ర : సౌర విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహిస్తూ ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది చురుకుగా పనిచేయాలని బెల్లంపల్లి డివిజన్ అధికారులు సూచించారు. సౌర విద్యుత్ పలకల ఏర్పాటుతో విద్యుత్ అవసరాలను కొంతవరకు సౌరశక్తి ద్వారా తీర్చుకునే అవకాశం ఉంటుందని, దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. డివిజన్ పరిధిలో పనిచేస్తున్న నిర్వహణ, ప్రొవిన్షియల్ సిబ్బంది, ఆర్టిజన్స్, ఎన్‌బీఈలు, ఇంజినీరింగ్ సిబ్బంది, కాంట్రాక్టర్లు, ఇతర అధికారులు, సిబ్బంది తమ ఇళ్లలో, తమ పరిధిలోని ప్రాంగణాల్లో సౌర విద్యుత్ పలకలు ఏర్పాటు చేసుకునే విధానంపై అవగాహన పెంచాలని కోరారు. సౌర విద్యుత్ ఏర్పాటు ప్రక్రియ, దాని ప్రయోజనాలు తదితర అంశాలను తమకు తెలిసిన వ్యక్తులకు వివరించాలని సూచించారు. అదేవిధంగా సౌర విద్యుత్‌పై



రూపొందించిన వీడియోలను ఇతర బృందాల్లో, స్నేహితులు, పరిచయస్తులతో విస్తృతంగా పంచుకోవాలని అధికారులు కోరారు. తద్వారా సౌర విద్యుత్‌పై అవగాహన మరింత మందికి చేరేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతో సౌర విద్యుత్ వినియోగాన్ని విస్తృతం చేసేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని బెల్లంపల్లి డివిజన్ కార్యాలయం నుంచి విడుదల చేసిన ప్రకటనలో నిర్వహణ విభాగం అధికారి కోరారు.

## కడియం శ్రీహరి చొరవతో నీటితో నిండిన కుంట.. రైతులు, మహిళల్లో ఆనందం

లింగాల గణపురం అక్టోబర్ 1 (విజన్ ఆంధ్ర) జనగామ జిల్లా లింగాల గణపురం మండలంలోని నెల్లుట్ల గ్రామంలో స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే, మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి చొరవతో నెల్లుట్ల గ్రామంలోని బంధం కుంట గోదావరి జలాలతో నిండింది. వరి పంటలు ఎండిపోకుండా రైతులకు సాగునీటి ఇబ్బందులు కలగకుండా, అలాగే బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలకు నీటి కొరత లేకుండా బంధం కుంటను గోదావరి జలాలతో నింపినట్లు గ్రామ సర్పంచ్ నర్సింగ రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా బంధం కుంట వద్ద గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి, గోదావరి జలాలను తీసుకువచ్చేందుకు చొరవ చూపిన ఎమ్మెల్యే కడియం శ్రీహరికి సర్పంచ్ నర్సింగ రామకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. కుంటలోకి నీరు చేరడంతో రైతులకు సాగునీటి భరోసా లభించిందని, బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలకు కూడా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దామెర కావ్య ప్రభాకర్, పంచాయతీ కార్యదర్శి అనిల్ రాజ్, వార్డు సభ్యులు కొయ్యడ అనిల్, వేల్పుల శోభారాణి, గొరిగే సందీప్, కత్తి శ్రీవాణి, బొజ్జం సునీత ప్రభాకర్, నల్ల అజయ్, విల్సన్, వంగ సతీష్,



బండారి మమత అశోక్, బత్తిని వేణు, తాండ్ర భరత్, గ్రామశాఖ అధ్యక్షుడు మాచర్ల మహేందర్, మార్కెట్ డైరెక్టర్ గుర్రం బాలరాజు, ఎజన్ చైర్మన్ బత్తిని అశోక్, జిల్లా కమిటీ సభ్యుడు దామెర నాగరాజు, మండల రైతు సెల్ అధ్యక్షుడు నర్సింగ రమేష్, మాజీ వీరాజులు గాడిపెల్లి శ్రీనివాస్, మోటె వీరస్వామి, మాజీ ప్రజాప్రతినిధులు, కుల సంఘాల అధ్యక్షులు, నాయకులు, రైతులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లో వంట మనిషిగా పని చేస్తూ..



- **గుట్టుచప్పుడు కాకుండా గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు!**
- **ఇంట్లో 530 గ్రాముల గంజాయి స్వాధీనం.. 25 ఖాళీ కవర్లు, ఓ మొబైల్‌ఫోన్ పట్టివేత**
- **బిహార్ నుంచి గంజాయి తీసుకొచ్చి జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతంలో విక్రయిస్తున్నట్లు పోలీసుల విచారణలో వెల్లడి**
- **కిలో రూ.10 వేలకు కొనుగోలు.. 100 గ్రాములు రూ.3 వేల చొప్పున విక్రయించినట్లు సమాచారం**

జీడిమెట్ల, అక్టోబరు 1 (విజన్ ఆంధ్ర): ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లో వంట మనిషిగా పనిచేస్తూ గుట్టుచప్పుడు కాకుండా గంజాయి విక్రయిస్తున్న వ్యక్తిని జీడిమెట్ల పోలీసులు అరెస్టు చేశారు. అతడి నివాసంలో నిర్వహించిన తనిఖీల్లో 530 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. 25 చిన్న ఖాళీ కవర్లు, ఓ మొబైల్‌ఫోన్‌ను కూడా పోలీసులు పట్టుకున్నారు.

పోలీసుల వివరాల ప్రకారం.. బిహార్‌కు చెందిన సుభాష్ కుమార్ (26) ఉపాధి కోసం సుమారు ఎనిమిది నెలల క్రితం హైదరాబాద్‌కు వచ్చాడు. సుభాష్‌నగర్‌లోని రాజు బిల్డింగ్‌లో గది నంబరు 26లో నివాసం ఉంటూ ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లో వంట మనిషిగా పనిచేస్తున్నాడు. అదే సమయంలో గంజాయి విక్రయిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది.

నల్లటి కవర్‌లో గంజాయి

అక్టోబరు 1న ఉదయం 10 గంటల సమయంలో సబ్‌ఇన్‌స్పెక్టర్ డి. రామచంద్రయ్యకు అందిన సమాచారంతో ఇద్దరు పంచులను ఏర్పాటు చేసుకుని పోలీసు సిబ్బంది, క్లూస్ టీమ్‌తో కలిసి సుభాష్‌నగర్‌కు వెళ్లారు. ఉదయం 11.30 గంటల సమయంలో రాజు బిల్డింగ్‌లోని గది నంబరు 26లో తనిఖీలు చేపట్టారు. అక్కడ సుభాష్ కుమార్ అనుమానాస్పదంగా కనిపించడంతో విచారించారు.

గదిలో తనిఖీ చేయగా ఓ మూలన నల్లటి కవర్ కనిపించింది. అందులో పూలు, గింజలతో కూడిన గంజాయి ఉన్నట్లు గుర్తించారు. అదే ప్రాంతంలో 25 చిన్న ఖాళీ కవర్లు లభించినట్లు పోలీసులు తెలిపారు. పంచుల సమక్షంలో విచారించగా బిహార్‌కు చెందిన షమన్ భగత్ వద్ద గంజాయి కొనుగోలు చేసి హైదరాబాద్‌కు తీసుకొచ్చినట్లు సుభాష్ వెల్లడించినట్లు పోలీసులు పేర్కొన్నారు. కిలో రూ.10 వేలకు కొనుగోలు.. 100 గ్రాములు రూ.3 వేలకు విక్రయం

వారం రోజుల క్రితం షమన్ భగత్ నుంచి కిలో గంజాయిని రూ.10 వేలకే కొనుగోలు చేసినట్లు నిందితుడు చెప్పినట్లు పోలీసులు తెలిపారు. అందులో 470 గ్రాములను భార్గవ్ నాయుడు, అక్రమ్ భాషా, గిరి తదితరులకు విక్రయించినట్లు, మిగిలిన 530 గ్రాములను తన వద్ద ఉంచుకున్నట్లు విచారణలో వెల్లడించినట్లు పేర్కొన్నారు. అవసరమైన వారికి 100 గ్రాములు రూ.3 వేల చొప్పున విక్రయిస్తున్నట్లు కూడా తెలిపినట్లు పోలీసులు వివరించారు.

పోలీసులు గంజాయిని తూకం వేయగా 530 గ్రాములు ఉన్నట్లు నిర్ధారించారు. అనంతరం దానిని జిప్‌లాక్ కవర్‌లో ప్యాక్ చేసి స్వాధీనం చేసుకున్నారు. నిందితుడి ఒపో మొబైల్‌ఫోన్‌ను కూడా స్వాధీనం చేసుకున్నారు. గంజాయి సరఫరా చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న షమన్ భగత్ కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఈ వ్యవహారంలో మరెవరైనా ఉన్నారా? అనే కోణంలో దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# భారత ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న కేంద్ర ఎన్నికల సంఘం చైర్మన్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి

మల్లంపల్లి , అక్టోబర్ 1, (విజన్ ఆంధ్ర ) : కేంద్ర ఎన్నికల సంఘం చైర్మన్ జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని వామపక్ష కమ్యూనిస్టు పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. భారత ప్రజాస్వామ్యం, పౌరుల ఓటు హక్కును కాపాడాల్సిన ఎన్నికల సంఘం పనితీరుపై ప్రజల్లో అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయని వారు పేర్కొన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్య వ్యవస్థను, పౌరుల హక్కులను దెబ్బతీస్తోందని వామపక్ష నాయకులు ఆరోపించారు. ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) పేరుతో దేశవ్యాప్తంగా పెద్ద సంఖ్యలో ఓటర్ల పేర్లు మునిసాయిదా జాబితాల నుంచి తొలగించబడ్డాయని అన్నారు. ఎన్నికల సంఘం గణాంకాల ప్రకారం మూడు దశల్లో 30 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో 13.37 కోట్ల పేర్లు మునిసాయిదా ఓటర్ల జాబితాల నుంచి తొలగించబడ్డాయి. ఎన్నికల ప్రక్రియపై ప్రజలకు పూర్తి విశ్వాసం కలిగించేలా పారదర్శకతతో వ్యవహరించాల్సిన ఎన్నికల సంఘంపై



పలు ప్రశ్నలు తలెత్తుతున్నాయని వారు అన్నారు. ఎన్నికల కమిషనర్ల మధ్య ఎస్ఐఆర్, ఓటర్ల నమోదు-తొలగింపు, ఫారం-6 మార్పులు, డిజిటల్ వ్యవస్థలపై పలు అభ్యంతరాలు నమోదైనట్లు వార్తా నివేదికలు పేర్కొంటున్నాయని తెలిపారు. ఎన్నికల సంఘం చైర్మన్ జ్ఞానేశ్ కుమార్‌పై ప్రతిపక్షాలు రాజీనామా డిమాండ్ చేస్తున్నాయని, ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టులో కూడా పిటిషన్ దాఖలైందని వారు పేర్కొన్నారు. అయితే ఎన్నికల సంఘం మాత్రం ఎస్ఐఆర్‌కు సంబంధించిన ప్రధాన నిర్ణయాలు పూర్తి కమిషన్ సమ్మతితోనే తీసుకున్నామని స్పష్టం చేసింది. ఎస్ఐఆర్ ప్రక్రియను రద్దు చేసి, ఓటర్ల జాబితాలపై సమగ్ర విచారణ చేపట్టాలని వామపక్ష నాయకులు డిమాండ్ చేశారు. ఎన్నికల సంఘం నియామక వ్యవస్థలో మరింత పారదర్శకత తీసుకురావాలని, ప్రధాన న్యాయమూర్తి, అధికారపక్షం--ప్రతిపక్ష ప్రతినిధులు, మేధావులతో కూడిన విస్తృత సంప్రదింపుల వ్యవస్థ ద్వారా ఎన్నికల సంఘాన్ని బలోపేతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో గుండెబోయిన చంద్రయ్య, బి.రెడ్డి సాంబశివ, జంపాల రవీందర్, పొదిళ్ల చిట్టిబాబు, తుమ్మ వెంకట్ రెడ్డి, రత్నం రాజేందర్, ముత్యాల రాజు, కొమురయ్య, జక్కుల ఐలయ్య, శ్యాంసుందర్, నరసయ్య, వి.వెంకన్న, ఆదిరెడ్డి, జంగిల్ సుధాకర్ తదితర నాయకులతో పాటు సుమారు 50 మంది కామ్రేడ్స్ పాల్గొన్నారు.

# ఎం జె పి లింగాలబాలికల విద్యాలయాన్ని సందర్శించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర..

## విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్న గండ్ర..

భూపాలపల్లి జిల్లా,రేగొండ అక్టోబర్ 1, (విజన్ ఆంధ్ర):రేగొండ మండలం,లింగాల క్రాస్ వద్ద ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల విద్యాలయాన్ని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా విద్యార్థినిలు, ఉపాధ్యాయులతో మాట్లాడి విద్యాలయంలోని వసతులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రస్తుతం విద్యాలయంలో పరిస్థితులు బాగానే ఉన్నప్పటికీ, అక్కడక్కడా కొన్ని చిన్నచిన్న లోపాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.

ముఖ్యంగా తరగతి గదిలో ఫ్యాన్లు,లైట్లు సరియైన వెంటిలేషన్ అందుబాటులో లేకపోవడం,చిన్నపాటి మరమ్మతులు అవసరం ఉండటం వంటి సమస్యలను గుర్తించడం జరిగింది.

సంబంధిత అధికారులు వీటిని త్వరితగతిన పరిష్కరించి, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

అదే విధంగా రాష్ట్ర స్థాయిలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ బోర్డు పరీక్షల్లో గత సంవత్సరం మంచి ర్యాంక్ లు సాధించడం జరిగింది. ఇక్కడ విద్యార్థినులకు మంచి విద్యను అందిస్తున్న ఉపాధ్యాయులకు,



క్రమ శిక్షణతో మంచి లక్ష్యంతో చదువుతున్న విద్యార్థినులకు శుభాకాంక్షలు తెలిపారు.

విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులను నిరంతరం పర్యవేక్షిస్తూ, విద్యాలయంలో ప్రస్తుతం ఉన్న సౌకర్యాలనుఇదే విధంగా మెరుగ్గా నిర్వహించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షులు అంకం రాజేందర్, రేపాక మాజీ సర్పంచ్ పగడాల ఐలయ్య, రేపాక మాజీ ఎంపిటిసి నరసయ్య, రేపాక పల్లి సర్పంచ్,బండి రమేష్,యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### జాతీయ ఆరోగ్య మిషన్ కింద జయశంకర్ భూపాలపల్లి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖలో ఖాళీగా ఉన్న వివిధ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి

# దరఖాస్తులు ఆహ్వానం

**-జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సి.హెచ్. మధుసూదన్**

భూపాలపల్లి అక్టోబర్ 01 (విజన్ ఆంధ్ర ) జాతీయ ఆరోగ్య మిషన్ పరిధిలో మొత్తం 33 పోస్టులను భర్తీ చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. ఇందులో MLHP-12, పీడియాట్రిషియన్-01, జనరల్ ఫిజీషియన్-01, స్టాఫ్ నర్స్-09, ల్యాబ్ టెక్నీషియన్-04, STLS-01, ఎర్లీ ఇంటర్వెన్షనిస్ట్/స్పెషలిస్ట్ ఎడ్యుకేటర్-01, డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం కోఆర్డినేటర్-01, సెకండ్ ANM-03 పోస్టులు ఉన్నట్లు తెలిపారు. అర్హులైన అభ్యర్థులు తమ దరఖాస్తులను 03-10-2026 ఉదయం 10:30 గంటల నుంచి 13-10-2026 సాయంత్రం 5:00 గంటల వరకు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. దరఖాస్తులను బీ25 బ్లాక్, IDOC, జయశంకర్ భూపాలపల్లిలో స్వీకరించనున్నట్లు తెలిపారు. దరఖాస్తు ఫారాలు, పోస్టుల వారీగా అర్హతలు, మార్గదర్శకాలు, ఇతర నిబంధనలను జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధికారిక వెబ్‌సైట్ https://bhoopalapally.telangana.gov.in లో అందుబాటులో ఉంచినట్లు డీఎంహెచ్ఓ తెలిపారు. ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు అధికారిక నోటిఫికేషన్‌లో పేర్కొన్న నిబంధనలు, అర్హతలను పూర్తిగా పరిశీలించి నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని డాక్టర్ సి. హెచ్. మధుసూదన్ కోరారు.

# అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమర్ధవంతంగా నిర్వహించాలి

## - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య

మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 01,(విజన్ ఆంధ్ర ) : జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. గురువారం జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి, పారిశుధ్య, సంక్షేమ, విద్యా కార్యక్రమాల నిర్వహణను మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మంచిర్యాల మార్కెట్ ప్రాంతంలో కొనసాగుతున్న నగరాభివృద్ధి పనులను ప్రజలు, వ్యాపారులకు ఇబ్బందులు కలగకుండా సమన్వయంతో చేపట్టాలని, నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ నిర్ణీత సమయంలో పనులను పూర్తి చేయాలని తెలిపారు. గోదావరి పుష్కర ఘాట్ ప్రాంతాన్ని సందర్శించి అభివృద్ధి పనుల కోసం గుర్తించిన ప్రాంతాన్ని పరిశీలించారు. ప్రజలకు, సందర్శకులకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించేలా ప్రణాళిక ప్రకారం అభివృద్ధి పనులు చేపట్టాలని తెలిపారు. ఎన్‌టీఆర్ నగర్ ప్రాంతంలో పారిశు



ధ్య నిర్వహణను పరిశీలించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు, చెత్త సేకరణ, పారిశుధ్య నిర్వహణను క్రమం తప్పకుండా చేపట్టాలని సిబ్బందికి సూచించారు. ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడి వారికి అందుతున్న ప్రభుత్వ పథకాలు, సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పర్యటనలో భాగంగా ఒక ఇంటి వద్ద నీరు వృథాగా పోతుండటాన్ని గమనించి నీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించాలని, సంరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రాథమిక పాఠశాలను సందర్శించి పాఠశాల నిర్వహణ, విద్యార్థుల హాజరు, విద్యా ప్రగతిని పరిశీలించి విద్యార్థులతో మాట్లాడి వారి చదువు, అభ్యసన స్థాయిని తెలుసుకున్నారు. పాఠశాలలో ఎఫ్ ఆర్ ఎస్ ఆధారిత హాజరు నమోదును పరిశీలించి విద్యార్థుల హాజరును క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని, విద్యార్థుల అభ్యసన స్థాయికి అనుగుణంగా బోధన అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి, అవసరమైన అదనపు బోధన అందించాలని తెలిపారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు, ప్రభుత్వ సేవలు అందేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ రాజు, మున్సిపల్ డిప్యూటీ ఈఈ, మున్సిపల్ సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో ఝరి పోచమ్మ తల్లికి మొక్కులు చెలించుకున్న ఆదివాసీలు



గాదిగూడ, అక్టోబర్ 01(విజన్ ఆంధ్ర )ఆదిలాబాద్ జిల్లా గాదిగూడ మండల కేంద్రంలోని ఝరి గ్రామంలో ఉన్నా పోచమ్మ ఆలయంలో గురువారం ఖడ్కి గ్రామ ఆదివాసులు, గిరిజనులు తమ ఆచార సాంప్రదాయాల ప్రకారం అత్యంత భక్తిశ్రద్ధలతో పోచమ్మ తల్లికి మొక్కులు తీర్చుకున్నారు. ఏజెన్సీ ప్రాంతాలలో జరిగే గ్రామ దేవతల పండుగలు, బోనాల ఉత్సవాల సందర్భంగా అడవి బిడ్డలు (ఆదివాసీలు) పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుంటారు.ముఖ్యంగా పాడిపంటలు బాగుండాలని, వర్షాలు సమృద్ధిగా కురవాలని, గ్రామ ప్రజలంతా ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటామని గ్రామ పటేల్ మాడావి భగవంత్ రావ్ అన్నారు.

– నైవేద్యాలు సమర్పించడం:

మహిళలు సాంప్రదాయ ఘంటాలతో ఆలయానికి చేరుకుంటారు.అమ్మవారికి కుంకుమ, పసుపు, పెరుగన్నం, నైవేద్యాలను సమర్పిస్తారు.

–మొక్కుల చెల్లింపులు:

–కోరిన కోర్కెలు తీరినందుకు గాను గిరిజన ఆచారాల ప్రకారం కోళ్ళు, మేకల మొుక్కులు సమర్పించి నైవేద్యాలు పెడతామన్నారు.ప్రాంతం ఆదివాసీల ఆత్మగౌరవానికి సంస్కృతికి ఒక ముఖ్యమైన కేంద్రం.ఇక్కడి ప్రజలు ఏటా తమ గ్రామ దేవతలను పూజించడాన్ని ఒక పవిత్రమైన బాధ్యతగా భావిస్తారు.పోచమ్మ తల్లి ఆశిసులతో గ్రామములో సమృద్ధిగా వర్షాలు కురిసి, ప్రజలు పాడిపంటలతో, ఆయురారోగ్యాలతో , సుఖశాంతులతో సుభిక్షంగా ఉండాలని అమ్మవారి కృప అందరి ఫై ఉండాలని కోరుకుంటారు.మాడావి హిరమన్ దేవారి, గ్రామ పెద్దలు మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో రేగొండ మండలంలో సేవ సంకల్ప్ అభియాన్..దేశవ్యాప్తంగా అంగన్క ఉత్సవ్..

భూపాలపల్లి రేగొండ, అక్టోబర్ 1, (విజన్ ఆంధ్ర) భారత ప్రధాని నరేంద్ర మోడీ 76వ జన్మదిన సందర్భంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 17 వరకు దేశవ్యాప్తంగా జరిగే 'సేవా సంకల్ప్ అభియాన్' కార్యక్రమం గురువారం అంగన్వాడి కేంద్రాల్లో బీజేపీ రేగొండ మండల అధ్యక్షులు బండి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది

ఈ ఉత్సవంలో భాగంగా రేగొండ మండలశీ లోని రేపాక, మరియురంగయ్యపల్లి,గ్రామాల అంగన్వాడీ కేంద్రాలలో అంగన్వాడీ టీచర్లను మరియు అయాలను శాలువా తో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగాబిజెపి జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిసిదర్ రెడ్డి హాజరై వారు మాట్లాడుతూ.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం (సెప్టెంబర్ 17) సందర్భంగా భారతీయ జనతా పార్టీ (బీజేపీ) చేపట్టిన నెల రోజుల లిసేవా సంకల్ప్ అభియాన్‌లి లో భాగంగా దేశవ్యాప్తంగా 'ఆంగన్ కా ఉత్సవ్' (అంగన్వాడీ ఉత్సవం) కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. సేవా సంకల్ప్ అభియాన్.. ప్రధాని మోడీ 76వ జన్మదినం మరియు ఆయన ప్రజాజీవితంలో 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు ఈ నెల రోజుల సేవా కార్యక్రమాలు జరుగుతున్నాయి అని అన్నారు.అంగన్వాడీ టీచర్ల సేవను గుర్తించి




సన్మానించడశీ జరిగింది ఈ కార్యమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లింగంపల్లి ప్రసాదరావు కిసాన్ మొర్చ జిల్లా అధ్యక్షులు పోల్సని తిరుపతి రావు, మండల ప్రధాన కార్యదర్శి తుర్పాటి మల్లేష్, జిల్లా నాయకులు కాంతాల నారాయణ రెడ్డి,బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గాలిఫ్, వార్డు సభ్యులు గుర్రం నవనీత, సుదమల్ల రాజు, బూత్ అధ్యక్షులు పొన్నగంటి శ్రీను, ప్రశాంత్, తదితర ఆయా గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి జర్నలిస్టులు పాటుపడాలి

## -డీసీసీ అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి

నారాయణఖేడ్ అక్టోబర్ 1(విజన్ ఆంధ్ర) : జర్నలిస్టులు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి వాటి పరిష్కారానికి కృషి చేయాలని సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి అన్నారు.

బుధవారం నారాయణఖేడ్ పట్టణంలోని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి నివాసంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ నూతన కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ నారాయణఖేడ్ డివిజన్ అధ్యక్షుడు పుట్టి సంజీవ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ బిరదర్ ప్రతాప్, ప్రధాన కార్యదర్శి యం.ఏ. కైసర్, కోశాధికారి ఇబ్రహీంఖాన్‌తో పాటు ఉపాధ్యక్షులు, కార్యవర్గ సభ్యులను శాలువాలు, పుష్పగుచ్ఛాలతో సత్కరించారు. అనంతరం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను నిరంతరం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేలా జర్నలిస్టులు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. అదేవిధంగా జర్నలిస్టుల సమస్యల పరిష్కారంతో పాటు వారి కుటుంబాల సంక్షేమం కోసం నూతన కార్యవర్గం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఫైయాజ్, సిద్ధారాం, ఆంజనేయులు, పుండ్లిక్, దత్తు గౌడ్, సహాయ కార్యదర్శులు ఫయాజ్, ప్రవీణ్, శంకర్, సతీష్, షాహిభాజ్, డైనియల్, సతీష్, నాగ్ శెట్టి, మోహన్ రాథోడ్, సలహాదారులు అరుణ్, ఈసీ సభ్యులు మజార్, ఆనంద్, ప్రశాంత్, ఓం ప్రకాష్, అబ్దుల్లా, వైజ్యనాథ్, దత్తా సాయి తదితరులు పాల్గొన్నారు.

# చండీయాగమునకు హాజరై దైవకృపకు పాత్రులు కండి..శ్రీశ్రీశ్రీ సహజానంద స్వాములవారు..



భూపాలపల్లి జిల్లా, రేగొండ, అక్టోబర్ 1( విజన్ ఆంధ్ర )గోరికొత్తపల్లి మండల కేంద్రంలోని గురుదేవ ఆశ్రమంలో విశ్వశాంతి, జగత్కళ్యాణం కోసం నిర్వహిస్తున్న అఖండ శివనామ సప్తాహ కార్యక్రమంలో భాగంగా రేపు (శుక్రవారం) ముఖ్యమైన ఘట్టం చండీయాగం ఉదయం 9 గంటలకు ప్రారంభమౌతుంది. గత6 రోజులనుండి "శివాయ నమః ఓం" అను నామ స్మరణతో అఖండంగా జరుగుతున్న కార్యక్రమంలో భాగంగా విచ్చేసిన భక్తులకు ధన్యవాదములు తెలియజేసుకుంటూ రేపు (శుక్రవారం) జరిగే చండీయాగం లో పాల్గొని అనంతరం తీర్థ ప్రసాదములు స్వీకరించి భగవత్ కృపకు పాత్రులు కావాల్సిందిగా ప్రతియొక్కరికి ఆ స్వామి కర్ణ కటాక్షాలు మీపై ఉచ్చుతాడని నమ్మకం ఉంచి ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని, శ్రీ శ్రీ శ్రీ సహజానంద స్వాములవారు గురుదేవ ఆశ్రమం నుండి కోరడం జరిగింది.

# యాసంగిలో మిల్లర్లు కొనుగోలు చేసిన వడ్ల నిలువు దోపిడీపై చర్యలు తీసుకోవాలి

## బిజెపి కిసాన్ సన్ డివిజన్ ఇంచార్జి కవ్వా వేణుగోపాల్ రెడ్డి డిమాండ్

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర అక్టోబర్ 1 : 2026 ఏప్రిల్ మరియు మే నెలలోయాసంగిలో ప్రభుత్వం కొనుగోలులో రైతులను ఒక ట్రాక్టర్ కి 5 బస్తాల నుండి పది బస్తాలు కటింగ్ చేసి నిలువు దోపిడీ చేసిన మిల్లర్లపై వెంటనే విజిలెన్స్ మరియు ఎన్ఫోర్స్మెంట్ అధికారులతో గ్రామాల వారిగా విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ బిజెపి కిసాన్ సంఘ్ డివిజన్ ఇన్చార్జి కవ్వ వేణుగోపాల్ రెడ్డి డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులను ప్రభుత్వ యాసంగి వడ్ల కొనుగోలుపై పూర్తిస్థాయి విచారణ జరిపించి బాధ్యులైన ప్రభుత్వ అధికారులుపై మరియు మిల్లులపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పౌరసరఫరాల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మరియు రాష్ట్ర పౌరసరఫరాల అధికారి మరియు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులకు ఫిర్యా దు చేసినట్లు పేర్కొన్నారు.2024 సంవత్సరము కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులు బిల్లింగ్ చేయకుండా పక్క రాష్ట్రాలకు అమ్ముకొన్న దానిపై విచారణ జరిపించాలని అప్పుడు 19 మార్చ్ 2024 విజిలెన్స్ ఎస్పి మరియు పౌరసరఫరాల జిల్లా అధికారి వచ్చి కూడా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని,దానిపై కూడా విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు.హుస్నాబాద్ లో ప్రభుత్వము రైతులకు కనీసం మద్దతు ధర కల్పించాలని ప్రభుత్వ కొనుగోలు జరిపేందుకు ఐకెపి మరియు సొసైటీ కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుండి వడ్లు కొనుగోలు చేయడం జరుగుతుందని,కానీ రైతులకు ఐకెపి మరియు సొసైటీ కేంద్రాల్లోనే ఎంతయితే కొనుగోలు చేసినారో అంత చిట్టి ఇవ్వకుండా మిల్లర్లు మరియు రెవెన్యూ శాఖ మరియు ఐకెపి సోసైటీ కేంద్రాల అధికారులు కుమ్మక్కై రైతులను నిలువు దోపిడీ చేస్తూ కొనుగోలు సెంటర్లోని రైతులకు కాంటాలు ఎంత అయితే పెట్టుకున్నారో అంతా చిట్టి వేయకుండా రైస్ మిల్లర్లతో మాట్లాడుకోవాలని నింపిన ట్రాక్టర్లతో రైతులను పంపిస్తే తాలు మరియు నూకల పేరుతో పచ్చిగా ఉన్నాయని దాదాపు ఒక ట్రాక్టర్ కి ఐదు బస్తాల నుండి పది బస్తాల వరకు గత 2026 యాసంగి వదలను మిల్లర్లు కటింగ్ చేస్తున్నా కూడా ఏమాత్రం కూడా రెవెన్యూ గాని పౌరసరఫరాల అధికారులు గాని పట్టించుకోలేదు అలాగే వారే మిల్లలతో మాట్లాడుకోమని మిల్లర్లు గ్రామాల వారిగా ప్రభుత్వ కొనుగోళ్ల యందు అవినీతి చేస్తున్నా కూడా పట్టించుకోకపోవడంతో రైతులు నిలువు దోపిడీకి గురి కావడం జరిగింది. దీనిపై జిల్లా కలెక్టర్ మరియు పౌరసరఫరాల జిల్లా అధికారికి రాష్ట్ర మంత్రులకు ఫిర్యాదు చేసినా కూడా ఇప్పటివరకు మిల్లర్లపై చర్యలు తీసుకోలేదాన్నారు.ఇప్పటికైనా రాష్ట్ర విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు హుస్నాబాద్ మిల్లర్లపై దాడి చేసి గతంలో పక్కదారి పట్టించినటువంటి మిల్లింగ్ బియ్యం పై అలాగే గత యాసంగిలో కొనుగోలు చేసిన వడ్లు ఒక్కొక్క రైతు నుండి గ్రామాల వారీగా ఎంక్వయిరీ చేయించి అవినీతికి పాల్పడ్డ వారిపై కఠిన చర్య తీసుకోవాలన్నారు.మళ్లీ అధికారులకు మంత్రులకు ఫిర్యాదు చేయడం జరుగుతుందన్నారు.

# గంజాయి సాగుపై పోలీసుల ఉక్కుపాదం



## - పత్తి పంట మధ్యలో 16 మొక్కల గుర్తింపు.. ఇద్దరి అరెస్ట్

నార్నూర్, అక్టోబర్ 01(విజన్ ఆంధ్ర ): పత్తి పంటలో అంతర పంటగా అక్రమంగా గంజాయి సాగు చేస్తున్న ఇద్దరిని నార్నూర్ పోలీసులు గురువారం అరెస్టు చేశారు. ఖైర్‌దట్వ గ్రామ శివారులోని వ్యవసాయ భూముల్లో గంజాయి సాగు చేస్తున్నారన్న సమాచారంతో ఎస్సై ఎస్. శ్రీ సాయి సిబ్బందితో కలిసి పంచ సాక్షుల సమక్షంలో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పుసం చిత్రు (59), తోడసం మంగు (59) వ్యవసాయ భూముల్లో పత్తి మొక్కల మధ్య సాగు చేస్తున్న గంజాయి మొక్కలను గుర్తించారు. ఒక్కొక్కరి పొలంలో 8 చొప్పున మొత్తం 16 మొక్కలను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు రూ. 1.60 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు. ఘటనపై నార్నూర్ పోలీస్‌స్టేషన్‌లో క్రైమ్ నంబర్లు 122/2026, 123/2026 కింద ఎన్‌డీపీఎస్ చట్టంలోని సెక్షన్ 8(ఎ) రెడ్‌విత్ 20(బి)(ఐ) ప్రకారం కేసులు నమోదు చేశారు. నిందితులను అరెస్టు చేసి వైద్య పరీక్షల అనంతరం ఉట్నూర్ న్యాయస్థానంలో హాజరుపరిచి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. సాగు, రవాణా, విక్రయాలపై నిరంతరం నిఘా కొనసాగుతుందని సీఐ బి. అంజమ్మ తెలిపారు. మాదకద్రవ్యాల అక్రమ కార్యకలాపాలపై సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు.

# సిద్దిపేట జిల్లా కబడ్డీ శిక్షణ శిబిరం ముగింపు సమావేశం

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర అక్టోబర్ 1 :అక్టోబర్ 2 వ తేదీ నుండి వేములవాడ పట్టణం రాజన్న సిరిసిల్ల జిల్లాలో 52 వ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక అయిన సిద్దిపేట జిల్లా జూనియర్ బాలుర జట్టుకు సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో స్థానిక మార్కెట్ యార్డులో సెప్టెంబర్ 16 తేదీ నుండి నిర్వహిస్తున్న శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హుస్నాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి దండి లక్ష్మి ప్రత్యేక ఆహ్వానితులుగా వైస్ చైర్మన్ చిత్తారి పద్మ, సిద్దిపేట జిల్లా గ్రంథాలయం మాజీ చైర్మన్ కేడం లింగమూర్తి, మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకట రమణ, హుస్నాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెన్న రాజు, సీనియర్ అడ్వకేట్ చిత్తారి రవీందర్ , మహ్మదాపూర్ ఉప -సర్పంచ్ కత్తుల సమ్మరాజు, పిడిఆర్ శ్రీనివాస్, క్యాంప్ కోచ్ కృష్ణ మరియు సీనియర్ క్రీడాకారులు , షేక్ బాబ,రాజేశ్ పాల్గొన్నారు. కోచింగ్ క్యాంప్ లో భోజన సౌకర్యం మరియు చక్కటి వసతి కల్పించి మంచి శిక్షణ ఇప్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్ కి



క్రీడాకారులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి కెడం లింగమూర్తి గారు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలలో విజయం సాధించి జిల్లాకు పేరు తేవాలని, జాతీయ అంతర్జాతీయ స్థాయికి ప్రతినిత్యం వహించాలని అన్నారు. చైర్ పర్సన్ శ్రీమతి దండి లక్ష్మి గారు మాట్లాడుతూ కోచింగ్ క్యాంప్ లో నేర్చుకొన్న నైపుణ్యాలను స్టేట్ లెవెల్ లో ప్రదర్శించి గోల్డ్ మెడల్ సాధించి జిల్లాకు పేరు తేవాలని చెప్పారు. మంచి శిక్షణ ఇచ్చిన కోచ్ కృష్ణ ను ప్రత్యేకంగా అభినందించారు.

# కెపాసిటీకి మించి ప్రయాణికులెక్కితే కేసులే!

## - ఆటో, జీపు డ్రైవర్లకు ఎస్సై శ్రీ సాయి హెచ్చరిక

నార్నూర్, అక్టోబర్ 1(విజన్ ఆంధ్ర ): వాహనాల సామర్థ్యానికి మించి ప్రయాణికులను ఎక్కించుకుని రోడ్లపై తిరిగితే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కేసులు నమోదు చేస్తామని నార్నూర్ ఎస్సై శ్రీ సాయి హెచ్చరించారు. తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో ఆటోలు, జీపు డ్రైవర్లు తప్పనిసరిగా రవాణా నిబంధనలు పాటించాలని సూచించారు. మండల కేంద్రంలోని ఆటో యూనియన్ కార్యాలయం వద్ద గురువారం ఆటో, జీపు డ్రైవర్లకు పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీ సాయి మాట్లాడుతూ.. ప్రయాణికుల భద్రతే ప్రధానమని, వాహనాల సామర్థ్యానికి మించి ప్రయాణికులను కూర్చోబెట్టడం వల్ల ప్రమాదాల తీవ్రత పెరిగే అవకాశం ఉందన్నారు. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుని వాహనాలను నడపవద్దని సూచించారు.

పత్రాలు, బీమా తప్పనిసరి

ప్రతి వాహనానికి సంబంధించిన పత్రాలను సక్రమంగా కలిగి ఉండాలని ఎస్సై సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్, వాహన ధ్రువపత్రాలు, ఇతర అవసరమైన పత్రాలతో పాటు వాహనానికి ఇన్సూరెన్స్



తప్పనిసరిగా ఉండేలా చూసుకోవాలన్నారు. వాహనాల ఫిట్‌నెస్, భద్రతా ప్రమాణాల విషయంలో నిర్లక్ష్యం చేయొద్దని తెలిపారు. సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చే బాధ్యత డ్రైవర్లపై ఉందన్నారు. అతివేగం, నిర్లక్ష్యంగా డ్రైవింగ్, నిబంధనలకు విరుద్ధంగా ప్రయాణికులను ఎక్కించుకోవడం వంటి చర్యలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనలను ప్రతి డ్రైవర్ తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

# వయోవృద్ధుల హక్కులు, చట్టాలపై అవగాహన అవసరం:

## జిల్లా అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య ఘనంగా అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం ఆస్తులు బదలాయించినా తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు వయోవృద్ధుల సమస్యల పరిష్కారానికి టోల్‌ఫ్రీ నంబర్ 14567

నస్పూర్(మంచిర్యాల): వయోవృద్ధులు తమ హక్కులు, సంక్షేమ చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య పిలుపునిచ్చారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం నస్పూర్‌లోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా సంక్షేమ శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, డీఆర్‌డీఓ కిషన్, డీఎంహెచ్‌ఓ డాక్టర్ నరేందర్ రాథోడ్, ఎస్సీ అభివృద్ధి అధికారి దుర్గాప్రసాద్ తదితరులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య మాట్లాడుతూ, సమాజ మార్పులో వయోవృద్ధుల అనుభవం, సలహాలు అమూల్యమైనవని పేర్కొన్నారు. తల్లిదండ్రులు ఆస్తులు బదలాయించిన తర్వాత నిర్లక్ష్యానికి గురికాకుండా ఉండాలని, ఆస్తులు లేని వృద్ధులను కూడా పిల్లలు బాధ్యతగా పోషించాలని స్పష్టం చేశారు. జిల్లాలో సుమారు 35,250 మందికి ప్రతినెలా సకాలంలో వృద్ధాప్య పింఛన్లు అందజేస్తున్నట్లు తెలిపారు. శారీరక, మానసిక ఆరోగ్యానికి వృద్ధులు




రోజూ యోగా, నడక సాధన చేయాలని సూచించారు.

అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు మాట్లాడుతూ, 'తల్లిదండ్రులు, వయోవృద్ధుల పోషణ సంక్షేమ చట్టం--2007' కీలక అంశాలను వివరించారు:

సెక్షన్ 23: ఆస్తులు రాసిచ్చిన తర్వాత పిల్లలు సరిగ్గా చూసుకోకపోతే, ఆ బదలాయింపును రద్దు చేసే అధికారం ఆర్డీవో (=ఐూ)కు ఉంటుంది.

సెక్షన్ 24: వృద్ధులైన తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసే వారిపై చట్టపరమైన చర్యలు, జరిమానా, జైలు శిక్ష విధించవచ్చు.

ప్రభుత్వ ఉద్యోగులు తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తే, వారి జీతం నుంచి పోషణ భత్యం చెల్లించే నిబంధనలు ఉన్నాయి.

ప్రతి మంగళవారం డే కేర్ సెంటర్లలో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని, సమస్యలు లేదా సహాయం కోసం బాధితులు 14567 టోల్‌ఫ్రీ హెల్ప్‌లైన్‌ను సంప్రదించాలని కోరారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న పలువురు వయోవృద్ధులను అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, వయోవృద్ధుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.